


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 6 జులై 2025 పేజీలు 12




- పట్టు విడవని ప్రైవేటు కళాశాలలు... దిగివచ్చిన ప్రభుత్వం
- డబుల్ వద్దు...సింగిలే ముద్దంటూ తిరగబడ్డ డిగ్రీ కళాశాలలు
- డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానాన్నే కొనసాగించేలా నిర్ణయం
- ఆ మేరకు ముమ్మర కసరత్తు... త్వరలో డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్

# దెబ్బకు దిమ్మ తిరిగింది..!

**తిరుపతి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలోని కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలు దిమ్మదిరిగే సమాధానమిచ్చాయి. దీంతో ఉన్నత విద్యామండలి ప్రైవేటు యాజమాన్యాల దెబ్బకు దిగి వచ్చి డిగ్రీ కోర్సులలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానాన్ని కొనసాగించేలా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. డిగ్రీ కోర్సులలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ విధానాన్ని కొనసాగించాలని, డబుల్ మేజర్ సబ్జెక్ట్ విధానంతో తమకు తలనొప్పి తప్పదని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఉన్నత విద్యామండలికి తెగేసి చెప్పినట్లు సమాచారం. దీంతో ఉన్నత విద్యామండలి డైలమాలో పడింది. గత నాలుగు మాసాలుగా డబుల్ మేజర్ విధానాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి ప్రత్యేక నిపుణుల కమిటీని నియమించి సుదీర్ఘంగా చర్చించి నివేధిక తెప్పించుకుంది. దీంతో పాటు డబుల్ మేజర్ సబ్జెక్టకు సంబంధించి కరిక్యులమ్ సైతం కమిటీ రూపొందించి ప్రభుత్వానికి సమర్పించింది. పేరొందిన కార్పొరేట్, ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం ప్రతిపాధించిన డబుల్ మేజర్ విధానాన్ని పూర్తిగా వ్యతిరేఖిస్తున్నట్లు సమాచారం. దీంతో ఉన్నత విద్యామండలి డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయడంలో ఆలస్యం చేస్తోంది.

8లో



# అతీ..గతీ..లేని టిడ్కో ఇళ్లు..?

- ఏడాదైనా పంపిణీ చేయని కూటమి ప్రభుత్వం
- వైసీపీ హయాంలో ఐదేళ్లు నిర్లక్ష్యం..
- శిథిలావస్థకు చేరుతున్న గృహాలు
- పేదల ఆశలు అడియాశలేనా..?
- నెల కంతులు కట్టమని బ్యాంకు వారు నోటీసులు
- ఇంకా ఎన్నిరోజులు ఈ వెతలు...

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి,శ్రీకాళహస్తి,గూడూరు, నాయుడుపేట,వెంకటగిరి, సూళ్లూరపేట, పట్టణాల్లో అసంపూర్తి గా ఏపీ టిడ్కో ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతల కల్పన కోసం పెండింగ్ బిల్లుల చెల్లింపు, పనులు పూర్తి చేయాలంటే దాదాపు

మిగతా 2లో

## జులై 10న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్

3లో



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు














# అగ్ని ప్రమాదాల నివారణ అప్రమత్తతతోనే సాధ్యం



నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతి ,రెవెన్యూ ,మేజర్ న్యూస్ .** నగరపాలక కమిషనర్ మౌర్య గారితో కలిసి అధికారులు, షాపు నిర్వాహకులతో సమావేశం. అగ్ని ప్రమాదాల నివారణ అప్రమత్తంగా ఉండటం తోనే సాధ్యం అవుతుందని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. గోవిందరాజుల ఆలయం సన్నిది వీధిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న నేపథ్యంలో మేయర్ డా శిరీష నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య గారితో కలిసి విపత్తు నివారణ అగ్ని మాపక శాఖ అధికారులు మరియు షాపు నిర్వాహకులతో సంస్థ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి నగరం ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన నగరం అని.. నిత్యం శ్రీవారి భక్తులు సందర్శించే ఆలయాలు నగరంలో ఉన్నందున తిరుపతి నగర ప్రజలకు, శ్రీవారి భక్తులకు షాపు లో పనిచేసే కార్మికుల భద్రత రీత్యా అందరూ నిబంధనలు పాటిస్తూ అగ్ని ప్రమాదాలను నివారించాలని తెలిపారు. నగర ప్రాదాన్యత గొప్పగా ఉన్నా ప్రణాళిక లోపం కారణంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, సినిమా దియేటర్లు కేంద్రీకరించి ఉన్నాయి. ఈ కారణంగా ప్రజలు ఒకే చోట గుమి కూడి ఉంటారు. విపత్తులు, అగ్ని ప్రమాదాలు జరిగితే నష్టం తీవ్రంగా ఉంటుంది.. అందుకే అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడటం అందుకుగాను అందరూ నిబంధనలను పాటించడం ఒక్కటే పరిష్కారం అన్నారు. ఈ మధ్య గోవిందరాజుల ఆలయం సన్నిది వీధిలో జరిగిన ప్రమాదాన్ని నేను పరిశీలించాను. ఆందోళన కలిగించే పరిస్థితులు కనిపిస్తుంది. గతంలో కూడా ఇదే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది వాటి నుంచి మనం ఏమి నేర్చుకున్నాము ఆత్మపరిశీలన చేసుకోవాలి. నగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ గ్రూప్ షాపులు అందరూ కలిసి కనీస ప్రమాద నివారణ ఏర్పాట్లు చేసుకునేలా చూడాలి. నగరపాలక సంస్థ నుంచి తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ అమరయ్య, ఎస్.ఈ శ్యామసుందర్,డి.సి.పి ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్,రవి, ఆరోగ్యాధికారి యువ అన్వేష్, జిల్లా,నగరపాలక సంస్థ విపత్తు నివారణ అగ్ని మాపక శాఖ అధికారులు శ్రీనివాస రావు, నగరంలోని షాపు నిర్వాహకులకు పాల్గొన్నారు.

# విద్యా ప్రసంగం ప్రపంచ సహకారం భవిష్యత్తుపై చర్చ

**- ఐఐటి ప్రొఫెసర్ బాలకృష్ణన్**




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** తిరుపతి 2025 ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి ఐఐటి తిరుపతి నిర్వహించిన నిర్మాణ సామగ్రి నిర్మాణాలపై మూడవ అంతర్జాతీయ సమావేశం ఐసీసీ ఎంఎస్ 2025 స్ఫూర్తి దాయకమైన ముగింపు వేడుకతో ముగిసింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం మూడు రోజులు విద్యా ప్రసంగం, ప్రపంచ సహకారం భవిష్యత్తును చూసే ఆవిష్కరణలకు పరాకాష్టగా నిలిచింది. 2025 జూలై 3 నుండి 5 వరకు జరిగిన 2025, డజనుకు పైగా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యా, పరిశ్రమ, ప్రభుత్వం పరిశోధనా సంస్థలు నుండి 550 మంది ప్రతినిధులను సమావేశం పరిచింది. మూడు రోజులు పాటు జరిగిన ఈ సమావేశంలో 10 ప్లీనరీ లెక్చర్లు, 21 కీలక ప్రసంగాలు, 427 సాంకేతిక పత్ర ప్రజెంటేషన్లు 113 పోస్టర్ సెషన్లు, భౌతిక హైబ్రిడ్ ఫార్మాట్లలో జరిగాయి. ఈ సెషన్లలో అల్ట్రా హై- పెర్ఫార్మెన్స్ కాంక్రీట్ తక్కువ- కార్బన్ సిమెంట్లు, డిజిటల్ నిర్మాణ సాంకేతికతలు, జీవిత చక్ర రూపకల్పన ఫ్రేమ్ వర్క్లు, అగ్ని నిరోధక పదార్థాలు నిర్మాణ ఆరోగ్య పర్యవేక్షణ వంటి విస్తృత శ్రేణి అంశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ప్లీనరీ స్పీకర్లు ప్రొఫెసర్ మైక్ ష్లైచ్, ప్రొఫెసర్ జియాన్లూకా రాంజీ, ప్రొఫెసర్ మను సంతానం, ప్రొఫెసర్ మార్టిన్ మెన్సింగర్, ప్రొఫెసర్ వెంకటేష్ కోడూర్, ప్రొఫెసర్ బాల్తాసర్ నోవాక్ మిస్టర్ దామోదర్ కత్తి పాల్గొన్నారు. సాంప్రదాయ ఓ పిసి కంటే బ్లెండెడ్ సిమెంట్లను స్వీకరించడానికి ప్రొఫెసర్ సంతానం యొక్క బలవంతపు కేసు స్ట్రక్చరల్ బక్లింగ్లో యూరోపియన్ ప్రమాణాలు పరిణామంపై ప్రొఫెసర్ మార్టిన్ మెన్సింగర్ యొక్క ప్రతిబింబాలు ఉన్నాయి. యూత్ వింగ్ చైర్మన్ డాక్టర్ సురేందర్ సింగ్ నిర్వహించిన ప్రత్యేక సెషన్, కెరీర్ ప్రారంభ దశలో ఉన్న పరిశోధకులకు నిర్మాణాత్మక మద్దతు యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ప్రొఫెసర్ వసంత్ మత్సగర్, డాక్టర్ ఎస్. అలెగ్జాండర్ బ్రాండ్, డాక్టర్ జిట్టిన్ వర్గీస్, ప్రొఫెసర్ రాధాకృష్ణ పిళ్లై ప్రొఫెసర్ ప్రదీప్ సర్కార్ ముఖ్య ఉపన్యాసాలు, పదార్థ లక్షణం, నిర్మాణ విశ్వసనీయత స్థిరమైన నిర్మాణ వ్యవస్థలుపై ప్రసంగాన్ని మరింత సుసంపన్నం చేశాయి. సివిల్. ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ఐసీసీ ఎంఎస్ 2025 పోషకుడు ప్రొఫెసర్ సురేష్ జైన్ అధికారిక స్వాగత ప్రసంగం చేశారు. తన అధ్యక్ష ప్రసంగంలో ఐఐటి తిరుపతి డైరెక్టర్ ప్రధాన పోషకుడు ప్రొఫెసర్ కె.ఎన్. సత్యనారాయణ, నిర్వాహక బృందం పాల్గొనే వారి అంకితభావం మేధోపరమైన దృఢత్వాన్ని అభినందించారుహ మౌఖిక పోస్టర్ విభాగాలలో అసాధారణమైన పండిత సహకారాలను గుర్తించి తొమ్మిది ఉత్తమ పేపర్ పోస్టర్ అవార్డులను కూడా ఆయన ప్రదానం చేశారు. ప్రొఫెసర్ బిజిలీ బాలకృష్ణన్ ఐసీసీ ఎంఎస్ 2025 ను తన వృత్తి జీవితంలో అత్యంత అర్థవంతమైన అనుభవాలులో ఒకటిగా అభివర్ణించారు. ఆమె సమావేశం యొక్క నాలుగు ముఖ్య ఫలితాలను నొక్కి చెప్పింది: తక్కువ కార్బన్, అధిక. పనితీరు గల నిర్మాణ సామగ్రి అవసరాన్ని ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ధృవీకరించడంబీ సమర్థవంతమైన స్థితిస్థాపక నిర్మాణాలను అందించడంలో డిజిటల్ ఫాబ్రికేషన్ అనుకూల వ్యవస్థలు యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతబీ విధానాన్ని తెలియజే యడంలో ఆవిష్కరణలను వేగవంతం చేయడంలో విభిన్న రంగాలు సహకారాలు శక్తి ఆర్ ఐ ఎల్ ఈ ఎం. ఐసిఐ వంటి సంస్థలచే ప్రోత్సహించ బడిన యువ పరిశోధకులు ముఖ్యమైన నిశ్చితార్థం. ప్రొఫెసర్ బాలకృష్ణన్ విద్యా. సాంకేతిక భాగస్వాములు, ప్లీనరీ. కీనోట్ స్పీకర్లు, సెషన్ చైర్లు పాల్గొన్న వారందరికీ తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 19 మంది సభ్యులు స్టీరింగ్ కమిటీ, 56 మంది విద్యార్థి వాలంటీర్లు. ఐఐటి తిరుపతి సిబ్బంది ఖచ్చితమైన ప్రణాళిక అంకితభావ అమలుకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆక్వా సాగుపై కలెక్టర్ కు ఫిర్యాదు

**చిట్టమూరు మేజర్ న్యూస్:** చిట్టమూరు మండలం పాదర్తివారి కండ్రిగ రెవెన్యూ పరిధిలో అక్రమ ఆక్వా సాగుపై చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు రంగనాథపురం గ్రామస్తులు రిజిస్టర్ పోస్టు ద్వారా సమస్యను వివరించారు. ఆమేరకు ఉన్నతాధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని రిజిస్టర్ పోస్టులో పేర్కొన్నట్లు మేజర్ న్యూస్ కు తెలిపారు. రాజకీయ,ఆర్థిక పలుకుబడి కలిగిన మల్లాం గ్రామానికి చెందిన ఓ భూస్వామి నిబంధనలకు విరుద్ధంగా సాగు చేపట్టి,ఆక్వా వ్యర్థ జలాలను తమ గ్రామం వైపు కాలువలు ఏర్పాటు చేసి మళ్లించారన్నారు. ఎపిఎస్ఎడిఎ, సిఎఎ నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా సాగు చేపట్టిన వారిపై విచారణ చేపట్టి, చర్యలు చేపట్టాలని గ్రామానికి,స్థానికులకు న్యాయం చేయాలని కూడా ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

# తోటల పెంపకంలో రైతులకు అవగాహన: వీరయ్య చౌదరి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఉద్యానవన తోటల పెంపకంపై రైతులకు అవగాహన అవసరమని విజయవాడలోని కేంద్రీయ సమగ్ర సస్య రక్షణకేంద్రం సస్య రక్షణ వీరయ్య చౌదరి అన్నారు. శనివారం రామచంద్రాపురం, గంగిరెడ్డిపల్లి ,నడవలూరు, కమ్మ కండ్రిగ గ్రామాలలోని రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా వీరయ్య చౌదరి మాట్లాడుతూ ఇటీవల కొంతమంది రైతులు పండ ీగలతో నష్టపోతున్నారని ఫిర్యాదులు అందాయన్నారు. రైతులు పంటలు నష్టపోకుండా ఉద్యానవన అధికారులు సూచించిన సలహాలు, సూచికలు పాటించి కాయల నాణ్యతను పెంపొందించు కోవాలన్నారు. పండు ఈ గల నివారణకు బుట్టలు కట్టడం, కవర్లు చుట్టడం వంటివి చేయాలన్నారు. కోతల అనంతరం రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. కల్చరల్ అధికారి హరి, శివకుమారి ,వీఎం పూజితలు పాల్గొన్నారు.



## కాలం చెల్లిన మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

**ఎస్ఎస్ మందుల షాపు తనిఖీలో శ్రీకాళహస్తి డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి**

**సత్యవేడు మేజర్ న్యూస్:** కాలంచెల్లిన మందులు విక్రయంపై చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు. శనివారం ఆమె సత్యవేడు పట్టణం పల్లాపు వీధిలో నడుస్తున్న ఎస్ఎస్ మందుల షాపు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి మీడియాతో మాట్లాడుతూ ఎస్ఎస్ మందుల షాపులో కాలం చెల్లిన మందులను రోగి శోభారానికి విక్రయించింది వాస్తవమే అన్నారు. కాలం చెల్లిన మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదు అన్నారు. అయితే ఈ మందుల షాపుకు పక్కనే ఉన్న ఎస్ఎస్ నేచురల్ క్యూర్ క్లినిక్ నడుపుతున్న ఆర్ ఎంపీ వైద్యులు సోమ శేఖర్ సిఫార్సు మేరకు ఎస్ ఎస్ మెడికల్ షాపులో రోగికి మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కాలం చెల్లిన మందులు ఇవ్వడంతో బాధితురాలు శోభారాణి మందు అట్టపై ఉన్న ఎక్స్పైర్ తేదీని గమనించి దీనిపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. తదనంతరం బాధితురాలు శోభారాణి, ఎస్ఎస్ మందుల షాపు ఫార్మసిస్ట్,ఆర్ఎంపీ వైద్యులు సోమశేఖర్ తదితరులు నుంచి స్టేట్మెంట్ నమోదు చేశారు.

# అధికారం వచ్చాక ఇచ్చిన మాట మర్చిపోయిన కూటమి మొనగాళ్లు

**-హామీలకు లేదు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ**



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** అధికారం వచ్చాక ఇచ్చిన మాట కూటమి మొనగాళ్లు మరచి పోయారని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. పలమనేరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త మరియు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ అధ్యక్షతన పెద్దపంజాణి మండల వైఎస్ ఆర్ సీపీ విస్తృత స్థాయి సమావేశం శనివారం పెద్దపంజాణి మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో హామీలకు లేదు ష్యూరిటీ,మోసం గ్యారెంటీ "క్యూఆర్ కోడ్ పోస్టర్" ను మాజీ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అధికారం చేతికి వచ్చాక ఇచ్చిన మాట మర్చిపోయిన మొనగాళ్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అని అన్నారు. అధికార దాహం తో 143 హామీలు గుప్పించి ఏడాది పాలనలో కేవలం రెండు పథకాలను అరకొరగా అమలు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. పిల్లనిచ్చిన సొంత మామ ను వెన్ను పోటు పొడిచిన చంద్రబాబుకు రాష్ట్ర ప్రజలను మోసం చేయడం లెక్కకాదని విమర్శించారు. అబద్ధాలు, మోసాలు, వెన్నుపోటు వంటివి చంద్రబాబుకు వెన్నెతో పెట్టిన విద్యఅని,కూటమి ఎమ్మెల్యేలు అడవులు, గుట్టలను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని . ఇదేనా బాబు దృష్టిలో సంపద సృష్టించడం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. నెల రోజులకు పైగా మామిడి రైతులు గిట్టుబాటు ధరలేక, పండించిన పంటను తరలించ లేక తల్లడిల్లితుంటే ఏమీ ఎరుగనట్లు బాబు మొహం చాటేయడం దారుణమైన చర్య అని అన్నారు. చంద్రబాబు ఏడాది పాలన అంతా రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం నడిచిందన్నారు .వైఎస్ ఆర్ సీపీ సానుభూతి పరులను టార్గెట్ చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోయారు. మహిళలు, చిన్నారులపై రాష్ట్ర వ్యాప్తంగా ఆఘాయిత్యాలు చేయడమే కూటమి నాయకులు పనిగా పెట్టుకున్నారని, కేసులకు, దౌర్జన్యాలకు భయపడే ప్రసక్తే లేదు. ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేసిన వైఎస్ జగమోహన్ రెడ్డి గారి విజయం కోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేద్దామని ఈ సందర్భంగా వెంకటే గౌడ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జులై 10న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

## చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా జూలై 10న టాలెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో పాత్రికేయులతో సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది విద్యాశాఖ తరపున మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సంవత్సరం కూడా రాష్ట్ర వ్యాప్తంగా జూలై 10వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సత్యసాయి జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో ఇన్చార్జి మినిస్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. జిల్లాలో కూడా సర్పంచ్ మొదలుకొని ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు ప్రైవేట్, ప్రభుత్వ, జూనియర్ కాలేజీలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్నిచేపడుతున్నామన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9గంటలకు ప్రారంభమైమధ్యాహ్నం భోజనం సమయం వరకు నిర్వహిస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిల్లలందరికీ నాణ్యమైనవిద్యనూ అందించడానికి విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారించడానికి పాఠశాల విద్య, సమాజ భాగస్వామ్యంతో జూలై, 10న మెగా పిటిఎం2.0 కార్యక్రమం నిర్వహణ.పిల్లల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009, జాతీయ విద్యావిధానం-2020, విద్యా పురోగతి కోసం ప్రజల భాగస్వామ్యం ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర మెగా పిటిఎంలో కీలకమని, మెగా పిటిఎం ద్వారా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి వేదికగా పనిచేస్తోందన్నారు. భారతదేశంలో మొట్ట మొదటి సారి డిసెంబర్ 7, 2024న జరిగిన బృహత్ కార్యక్రమం మెగా పిటీఎం. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 2492 ప్రభుత్వ పాఠశాలల్లో మంది విద్యార్థులు, 2,54,310 మంది తల్లిదండ్రులు 1,13,911 మంది పూర్వ విద్యార్థులు, 1190 మంది 21029 ప్రజా ప్రతినిధుల పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నాయి. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమగ్ర పురోగతి కార్డులను అందిస్తారు. తద్వారా ప్రతి బిడ్డ విద్యాపురోగతి తెలుసుకుంటారు. ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, మౌలిక సదుపాయాలు, కార్యాచరణ ప్రణాళికలను తెలియజేస్తారు. సరదా కార్యకలాపాలు, ఆటలు ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న అందరి తల్లిదండ్రుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుటుంబ ఫోటో బూత్లు, పాజిటివ్ పేరెంటింగ్ సెషన్లు, ఏక్ పేడ్ మాకే నామ్ భాగంగా గ్రీన్ పాస్పోర్ట్ ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థులకు మొక్కలు సరఫరా చేయడానికి నమోదు చేసుకోవడానికి లీప్ యాప్' అందుబాటులో మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్లు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో విద్యాశాఖాధికారులు, విలేకరులు పాల్గొన్నారు.



## జి తెలుగు సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం

### సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియళ్లను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'. కుటుంబబాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో అల్లుకున్న కథతో రూపొందుతున్న 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం, సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, మీ జీ తెలుగులో,ఆటో విజయశాంతి సీరియల్ కథ కుటుంబ బాధ్యతలు, బంధాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందుతోంది. చెల్లెళ్లను ప్రేమగా పెంచుకునే రజినీకాంత్(అలీ రెజా) ఓ ప్రమాదంలో చనిపోవడంతో కథ మొదలవుతుంది. అన్న బాధ్యతలను నెరవేర్చేందుకు ఆటో డ్రైవర్గా మారుతుంది విజయశాంతి (వర్షిణి). అన్న చావుకి కారణమైన వాళ్లపై పగ సాధించాలనుకుంటుంది దుర్గ(సాంద్ర). కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాంద్ర, సంధ్య, రాజేష్, నిహాల్, మహర్షి రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఆటో విజయశాంతి సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఆటో విజయశాంతి సీరియల్ మీరూ తప్పక చూడండి.




## పెంపుడు జంతువులకు ఉచిత టీకాలు

**కోట, మేజర్‌న్యూస్:** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కోట మండలంలోని పెంపుడు జంతువులకు ఉచిత టీకాలు ఆదివారం ఇవ్వనున్నట్లు కోట ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు శనివారం పేర్కొన్నారు. పెంపుడు కుక్కలకు రాబిస్ టీకా ను ఉచితంగా వేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు ఆదివారం ఉదయం ఏడు గంటలకు ప్రాంతీయపశువైద్యశాలలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పేద ప్రజల సంక్షేమం అభివృద్ధే పి-4 లక్ష్యం : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** పేదల ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పి-4 పథకం అమలు చేస్తున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం చిల్లకూరు మండలం రామారెడ్డిపాళ్ళెం గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. పథకాల అమలుకు తోడు అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్త శుద్ధితో ముందుకు వెళ్తున్నట్లు పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. అంకులపాటూరు గ్ఆరమంలో రూ.40లక్షలతో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాము ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తమది రైతు ప్రభుఎత్వంమని కూటమి ప్రభుత్వం రైతుల కోసం అన్ని విధాల కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా గతల పాలకుల పాపాలను సరిదిద్దడానికే ఎక్కువ సమయం పడుతున్నట్లు పేర్కొన్నారు. ఆ పాపాలను సరిదిద్దడమే కాకుండా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడా కుంటు పడకుండా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వివిద పరిశ్రమలు, పెట్టుదారుల్లో నమ్మకం కలిగించి ఇక్కడ ఏర్పాటు చేయించడంలో సఫలీకృతం అవుతున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు ముఖ్యమంత్రి అన్ని చర్యలు తసీఉకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే పింఛన్ మూడు వేల నుంచి 4 వేలకు పెంచారని, గ్యాస్ సిలెండర్ల పథకం. తల్లిదీవెన, పొదుపు మహిళలకు సున్నా వడ్డీ పథకం. ఉద్యోగ కల్పన, అమలు చేశారని త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొందరు పగటి వేషగాళ్లు కరపత్రాలు పట్టుకుని బయలు దేరుతున్నారని ఏమీ చేయకున్నా చేసినట్లు చెప్పుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు బయలుదేరుతారన్నారు. రాక్షస పాలన నుంచి ప్రజలు ఇపుడిపుడే బయటకు వస్తున్నారని మరోసారి వారి మాయలో పడవద్దని ప్రజలు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెల్సుకున్నారు. సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న పాశిం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, చిల్లకూరు పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ సమత, సిఇఓ రామానాయుడు, మునిశేఖర్‌గౌడ్, నెల్లటూరు చిరంజీవి, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సుప్రజ, దువ్వూరు వినయ్‌రెడ్డి, మేకల కుమార్, పెనుబోలు జానకిరామిరెడ్డి, మేగనూరు వెంకటకృష్ణయ్య, వివిద శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## క్రమం తప్పకుండా ఇంటింటా చెత్త సేకరణ

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ఎల్లసిరి పంచాయతీ పరిధిలోని గ్రామాలలో క్రమం తప్పకుండా నిత్యం చెత్త సేకరణ చేపడుతున్న గ్రీన్ అంబాసిడర్‌ల సేవలపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటింటా చెత్త సేకరణ పూర్తి చేయడమే లక్ష్యంగా స్థానిక పంచాయితీ కార్యదర్శి, యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుని పని చేస్తోంది. పంచాయితీ పరిశుభ్రంగా ఉండడానికి ఇంటింటా చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తూ.. ప్రజల భాగస్వామ్యం, సహకారం, తోడ్పాటు అందించాలన్నారు. వీధుల్లో పేరుకు పోయిన చెత్తని తొలిగించారు. ఇంటి పరిసరాలలో చెత్తను పారవేయకూడదని, చెత్త సేకరణ బండిలో వేయాలని సూచించారు.



## రక్షిత తాగునీటి కోసమే నీటి నాణ్యత పరీక్షలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సురక్షిత మైన త్రాగునీటి కోసమే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజి పేర్కొన్నారు. మండలంలోని ముత్తుకూరు గ్రామపంచాయతీ కేంద్రంలో శనివారం తాగునీటి నాణ్యతా పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీటి నాణ్యతా పరీక్షలు తప్పనిసరిగా నిర్వహిస్తున్నామన్నారు. క్రమంతప్పకుండా అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించాలని అధికారులకు ఎంపీడీవో సూచించారు. కోగిలేరు, చలమంగళం, పెద్ద పంజాణి, కరసనపల్లి, ముత్తుకూరు గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణా కార్యక్రమాలను ఎంపీడీఓ పరిశీలించారు. వివిధ గ్రామ పంచాయతీలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు శనివారం తాగునీటి నాణ్యతా పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ హేమలత, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల్లో పాఠశాలల విలీనంపై నిరసన

**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కేవీబీ పురంలో శనివారం ఎంఆర్‌సి కార్యాలయం విద్యార్థుల తల్లిదండ్రులు ముట్టడించారు. తల్లితండ్రుల, విద్యా కమిటీల నుంచి సంతకాలు చెయించి పాఠశాల విలీనం ఒప్పుకున్నారు అంటూ మోసం చేసిన అధికారులు మాకు తెలియకుండ సంతకాలు పెట్టించి ఆలా ఎలా తప్పుడు రిపోర్ట్లు పెడుతారని ఆగ్రహించారు. తండ్రులకు మద్దత్తుగా పోరాటంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, జిల్లా కార్యదర్శి జనార్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి, సిఐటియు నాయకులు నాగరాజు పాల్గొనడం జరిగింది. కేవీబీ పురం మండలంలో దాదాపు 44పాఠశాలలను 3, 5 కిలోమీటర్ల దూరంలో తరలించడం ద్వారా మా పిల్లలను అంత సాహసం చేసి పంపలేమని " మా ఊరి బడి - మాకే కావాలి అంటూ 10 గ్రామాల ఎస్.ఎల్.పురం, మహాదేవిపురం, గురుకుల కండ్రిగ, అప్పనగుంట, బంగారం కండ్రిగ, జ్ఞానమా కండ్రిగ, తిమ్మాసముద్రం, ఎగువపూడి హెచ్ డబ్ల్యు, పాత పాల్యేమ్, వగత్తూరు ఎస్టి కాలనీ, సరస్వతి పురం గ్రామాల నుంచి పెద్ద ఎత్తున్న కకేవీబీ పురం మండల విద్యా శాఖ కార్యాలయంను ముట్టడించారు. వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ కేవీబీపురంలో పాఠశాల విలీనం ప్రక్రియను బలవంతంగా గుప్పుచప్పుడు కాకుండా తల్లితండ్రులు, విద్యా కమిటీ చైర్మన్ వారి సంతకాలను దొంగతనంగా పెట్టించి ఇక్కడి పేదల అభిప్రాయాలూను, తీవ్రతను పై అధికారుల ద్రుష్టి కు తీసుకెళ్లకుండ దుర్మార్గంగా అధికారులు వ్యవహరించడం తగదని అన్నారు. వాగులు, దూర ప్రాంతాలకు పాఠశాలను విలీనం చేస్తే మా పిల్లలను బడికు పంపమని తల్లితండ్రులు చెప్తున్న అధికారులు పట్టించుకోక పోవడం సిగ్గు చేటని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడ తక్షణమే స్పందించి ఇక్కడి పాఠశాలలలను ఇక్కడే ఉంచాలని నిరసన చేయటం జరిగింది. ప్రభుత్వం స్పందించి విలీన ప్రక్రియను వెనక్కి తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పడం జరిగింది.





## కంచర్ల రామయ్యకు నివాళులు అర్పించిన

# సీఎం సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, కుప్పం ముద్దుబిడ్డ నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శనివారం కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో మా తండ్రిగారైన కంచర్ల రామయ్య (ఈనాడు రామయ్య) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కంచర్ల రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటువంటి సమయంలో అమ్మ భువనమ్మ ఆత్మీయతతో కూడిన పరామర్శ తమ కుటుంబ సభ్యులకు ఎంతో మనో ధైర్యాన్ని ఇచ్చిందనీ భువనమ్మ అభిమానానికి ఎల్లప్పుడు కృతజ్ఞుడినని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.



# ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## - ఇద్దరు పరార్ : వాహనం స్వాధీనం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న టన్ను ఎర్రచందనం దుంగలను అటవీశాఖ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. వెంకటగిరి నుంచి చెన్నైకు అక్రమంగా కారులో ఎర్రచందనం దుంగలను తరలిస్తుండగా మార్గమధ్యమైన ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని అగ్నిమాపక కార్యాలయం వద్దకు వచ్చే సరికి స్కూటీని ఢీకొనింది. దీంతో స్కూటీ కారుచక్రల వద్ద ఇరుక్కుపోవడంతో వాహనం ముందుకు వెళ్లలేక పోవడంతో అదే సమయంలో అక్కడికి అగ్నిమాపక సిబ్బంది వస్తుండటాన్ని గుర్తించిన కారులోని ఇద్దరు వ్యక్తులు పరారైయ్యారు. ఈ క్రమంలో వాహనాన్ని పరిశీలించగా అందులో అక్రమంగా ఎర్రచందనం దుంగలను తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని వాహనంతో పాటు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని పట్టణంలోని నగరవనం వద్దకు తరలించారు. పట్టుబడిన ఎర్రచందనం ఒక టన్ను వరకు ఉంటుందని దీని విలువ సుమారు 30లక్షల వరకు ఉంటుందని సమాచారం.





# బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## - మాజీ ఎమ్మెల్యే గౌడ

**వి.కోట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎ.కె కమిటీ హాల్ నందు పలమనేరు నియోజకవర్గ వై.యస్.ఆర్ సీపీ సమన్వయకర్త మరియు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ అధ్యక్షతన వి.కోట మండల వైఎస్ఆర్ సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి.. రీకాలింగ్ చంద్రబా బూస్ మేనిఫెస్టో "క్యూర్ కోడ్ పోస్టర్" ఆవిష్కరించడం జరిగింది..పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు సైతం నెరవేర్చలేదు. గత ఎన్నికల్లో బాబు మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు అధికారం కట్టబెట్టగా హామీలు అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసగించారు. సంపద సృష్టిస్తానని చెప్పి విపరీతంగా అప్పులు చేస్తున్నారు, అయినా సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదు.సాంకేతిక కారణాల పేరిట తల్లికి వందనం పథకంలో భారీగా కోతలు విధిస్తున్నారు. రాష్ట్రంలో 50 ఏళ్లకు పైబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలు 69 లక్షల మంది ఉండగా, ఎంత మంది మహిళలకు నెలకు రూ. 1500 ఇచ్చారని నేను నిలదిస్తున్నాను..మామిడికి ధరలు లేక తోటల్లోనే వదిలేశామంటూ నేతల ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదును దాటిపోతున్నా వర్షాలు లేక ఖరీఫ్ సీజన్ లో ప్రధాన పంటగా సాగు చేసే వేరుశనగ, ఇతర వర్షాధార పంటలు సాగు చేయలేక రైతులు దిక్కులు చూస్తున్నారు. వ్యవసాయ కూలీ పనులు లేక కూలీలు గ్రామాలు వదిలి వలస బాట పట్టారు.పాలరేట్లు తగ్గడంతో పాడిపై జీవనం సాగిస్తున్న రైతులు మరింత ఆర్థికంగా చితికిపోయారు. ఈ దుష్ట కూటమి ప్రభుత్వంలో రైతు భరోసా పెట్టుబడి నిధులు అందక ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు కళ్ల ఎదుట కనిపిస్తున్నాయి.మామిడికి గిట్టుబాటు ధరలు కల్పించి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాను. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏటా రైతు భరోసా డబ్బులు అందేవి, పంటలు నష్టపోతే ఇన్ పుట్ సబ్సిడీ, పంటల బీమా అందేవి, ఈ కూటమి ప్రభుత్వంలో సంవత్సరం దాటిపోయినా రైతు భరోసా ఇవ్వడం లేదు. పంటలు నష్ట పోయినా ఎటువంటి పరిహారం రాలేదు.కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా త్రికరణ శుద్ధితో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ గారికే దక్కుతుంది. ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకున్నా కరోనా సమయంలో సైతం ఇచ్చిన హామిలన్నీ నెరవేర్చిన వైఎస్ జగనన్న విజయం కోసం రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేద్దామని వెంకటే గౌడ గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు,వి.కోట మండల వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు వివిధ అనుబంద సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని శాఖల సహకారంతో అభివృద్ధి చేపడతాం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండల పరిధిలో అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బంది సహకారంతో అభివృద్ధి చేస్తామని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. శనివారం నగరం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని అది. కారులు, రాజకీయ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మండల పరిధిలోని సమస్యలను గూర్చి, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివా సులు మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలో అనేక కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ సెల్వరాజ్, తాసిల్దార్ ప్రసాద్ ఇతర అధికా రులు ప్రభుత్వ సిబ్బంది రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.



# నకిలీ టోకెన్లు తయారీ కేసులో నిందితుడికి రిమాండ్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అన్నూరు వద్ద ఉన్న ఏబీసీ గుజ్జు పరిశ్రమ కి సంబంధించిన టోకెన్‌లను వెంకటేష్ 31 సం, తండ్రి లేట్. కృష్ణయ్య నందిమంగళ హరిజనవాడ పుత్తూరు మండలం ప్రస్తుతం కార్వేటి నగరం మండలం ఆర్టికల్చర్ ఆఫీస్ నందు ఆర్టికల్చర్ అసిస్టెంట్ గా పని చేయుచున్న ఇతను నకిలీ టోకెన్లను సృష్టించి రైతులకు సుమారు ఒకొక్కటి 1000/- వరకు రైతులకు అమ్మి సొమ్ము చేసుకునట్లు మన విచారణలో తెలిపినాడు ఇప్పటివరకు సుమారు 31 నకిలీ టోకెన్ బయటపడి నాయి, ఇతనిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం అయినది. సిఐ హనుమంతప్ప, ఏ ఏఎస్ఐ ముని కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.



# వివిధ రంగాల ద్వారా రామయ్య అందించిన సేవలు చిరస్మరణీయం : పిఎస్ మునిరత్నం

**కుప్పం, మేజర్‌న్యూస్:** బహుముఖ ప్రతిభాశాలి అయిన కంచర్ల రామయ్య వివిధ రంగాల ద్వారా అందించిన సేవలు చిరస్మరణీయమని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం పేర్కొన్నారు.శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కిర్తిశేషులు కంచర్ల రామయ్య (ఈనాడు రామయ్య) సంస్మరణ సభ కందుకూరు ప్రకాశం ఇంజనిరింగ్ కాలేజీ వద్ద ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబులు నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులుగా ప్రజల సమస్యల పరిష్కారా నికి కృషి చేశారని, పీఈసీని స్థాపించి ఆ ప్రాంత విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను రామయ్య చేరువ చేశారని కొనియాడారు.ఈనాడు రామయ్యగా ప్రసిద్ధులైన ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్ట్ కంచర్ల రామయ్య మృతి బాధాకరమన్నారు. బహుముఖ ప్రతిభాశాలి అయిన రామయ్య వివిధ రంగాల ద్వారా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# మామిడి ప్రాసింగ్ యూనిట్లుకి మద్దతు ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**- రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** మామిడి ప్రాసింగ్ యూనిట్లు మామిడి పండ్లు కనీస ధరకు రైతుల వద్ద కొనుగోలు చేయాలని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి పేర్కొన్నారు శనివారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు చిత్తూరు ఉమ్మడి జిల్లాలో మామిడికాయ గుజ్జు పరిశ్రమ యాజమాన్యంతో సమావేశం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ఎండి శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ మామిడికాయ రైతులను ఆదుకోవడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వచ్చే బడ్జెట్లో మ్యాంగో బోర్డు మ్యాంగో బోర్డు చిత్తూరు నందు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదికలు అందజేయడం జరిగిందని తెలిపారు. పల్ప్ ప్రాసెసింగ్ లో 8 కోట్లు బకాయిలు విడుదల చేయడానికి ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని తెలిపారు.ప్రాసెసింగ్ యూనిట్లుకి కూడా మామిడి ప్రాసింగ్ ఉత్పత్తుల పై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న జీఎస్టీ రద్దు చేయాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే లేఖ రాశారు.మామిడి రైతులు, ప్రాసెసింగ్ యూనిట్లు యజమానుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం చూపేందు కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా గట్టిగా పని చేస్తున్నారు.ప్రభుత్వం చేపట్టిన మామిడి రైతుల సమస్యల సంక్షోభ నివారణ కు మామిడి ప్రాసింగ్



యూనిట్లుయజమానులు ముందుకు రావాలి.మామిడి ప్రాసింగ్ ఉత్పత్తుల ను పెద్ద పెద్ద ఫంక్షన్లో, ఇతర కార్యక్రమాల్లో కొని పంపిణీ చేసేలా ప్రాసెసింగ్ యూనిట్లు యజమానులు తమ మార్కెట్ల విస్తరణ వైపు దృష్టి సారించాలి. మీ సమస్యలు పరిష్కారం కొరకు ఏ సమయంలోఎప్పుడూ కావాలన్న జోక్యం చేసుకుని ప్రాసెసింగ్ యూనిట్లు కి మద్దతు సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలిపారు అంతకుమునుపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకూ 1.15 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు జరిగిందని ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి ఇంకా రావాల్సి ఉందని తెలిపారు. కంపెనీల యాజమాన్యులు మాట్లాడుతూ మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా అధికారులు కృషి చేయాలని, మద్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్, పవిత్ర దేవాలయాలలో, భక్తులకు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు సమావేశంలో దృష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీ చిరంజీవి చౌదరి తో కలిసి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్ల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యార్థి, ఎం.డి.శేఖర్, డి.డి. హార్టికల్చర్ మధుసూదన్ రెడ్డి, ఫుడ్ అండ్ ఇన్స్, సిద్ధార్థ ఆగ్రో, సువేరా, మంజునాథ, ఎఫ్ – త్రీ, సన్ గోల్డ్, జైన్, టోపో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్ ఎం ఎన్ ఫుడ్ ప్రొడక్ట్స్, నేచర ఫుడ్స్, గళ్ళ ఫుడ్స్, జయ భారతి, వివిధ గుజ్జు పరిశ్రమల కంపెనీలు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టిగా సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దాం

**- తుడా చైర్మన్, పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ లను కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం**

**- సమష్టిగా సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్షించారు**



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** శనివారం ఎమ్మెల్యే తిరుపతికి చేరుకొని తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, సత్యవేడు టిడిపి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి లను కలిశారు.ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి, గజ మాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై వారు సమాలోచన చేశారు.అందరి సహకారం సమన్వయంతో నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పరుగులు పెట్టించాలని ఎమ్మెల్యే కోరారు.అలాగే తుడా నిధులతో సత్యవేడు నియోజకవర్గంలో చేపట్టే పిచ్చాటూరు అరణియార్ పర్యాటక అభివృద్ధి, పిచ్చాటూరు బజారు వీధిలో, వరదయ్య పాలెం రాచ కండ్రిగ లో డ్రైనేజీ నిర్మాణం, సత్యవేడు మండలం వా నెల్లూరులో లే అవుట్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డిని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్థానికుల సమస్యలు పరిష్కరించండి

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** తిరుమలలోని స్థానికుల సమస్యలు పరిష్కరించాలని టిటిడి ఈఓ శ్యామల రావును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. శనివారం సాయంత్రం పద్మావతి అతిథి గృహంలో ఈఓ శ్యామల రావు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసుల భేటి అయ్యి వివిధ సమస్యలపై చర్చించారు. ఆర్బీ సెంటర్ లో నివాసం ఉంటున్న 84 మంది స్థానికులకు తిరుమలలోనే నివాస సౌకర్యం కల్పించాలని ఈఓను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. అలాగే బాలాజీ నగర్ లోని ఇళ్ళకు స్లాబ్ లు వేయించే కార్యక్రమం వెంటనే చేపట్టాలని ఆయన కోరారు. కాగా తిరపతి నగరంలోని ఏడు రోడ్ల నిర్వహణను టిటిడి పునరుద్ధరించడంతో పాటు పారిశుద్ధకార్మికులను నియమించాలని ఎమ్మెల్యే ఈఓను కోరారు. కాగా స్విమ్స్, మెటర్నటీ హాస్పిటల్, బర్డ్, రుయా ఆస్పత్రుల వ్యర్థాలు భూమిలో ఇంకి పోవడంతో మంచినీళ్ళగుంట కలుషితమైందని ఈఓ దృష్టికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పోరేటర్లు నరసింహాచ్చారి, నరేంద్రాలు తీసుకెళ్ళారు. ఆస్పత్రులకు యూడిజి ఏర్పాటు చేసి కార్పోరేషన్ డ్రైయిన్ లలో కలిసేలా చూడటంతో పాటు మంచినీళ్ళగుంట నిర్వహణను టిటిడి చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని శట్టిపేట పంచాయతీ మేకల చిన్న పల్లిలో నిరంతరం వీధి దీపాలు వెలుగుతున్నాయి. రాత్రులు మాత్రమే వెలగాల్సిన వీధి దీపాలు పగలంతా వెలుగుతున్నాయి. విద్యుత్ వినియోగాన్ని తగ్గించి ప్రభుత్వానికి తోడ్పాటు ఇవ్వాలని ప్రభుత్వం అధికారులు తెలుపుతుంటే కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం మూలంగా రాత్రింబవళ్లు



విద్యుత్ దీపాలు వెలుగుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రాత్రులు మాత్రమే విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రాజనాల బండ పై ప్రసన్న ఆంజనేయస్వామికి విశేష పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై వెలసి ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. రాష్ట్రం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సత్య ప్రమాణాల కోసం పలువురు తరలి వచ్చారు. కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. ఉదయాన్నే ఆలయ



ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ప్రసన్న ఆంజనేయస్వామి లకు విశేషాభిషేకము అలంకరణ గావించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

# 10వ తేదీ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ : తిరుపతి కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

**- ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిటీఎం నిర్వహణ**

**- తల్లులతోపాటు విద్యార్థుల తండ్రులు కూడా పాల్గొనాలి**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా జూలై 10 వ తేదీ టాలెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నా మని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పాత్రికేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది విద్యాశాఖ తరఫున మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా





రాష్ట్రవ్యాప్తంగా జూలై 10వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సత్యసాయి జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో ఇన్చార్జి మినిస్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లాలో కూడా సర్పంచ్ మొదలుకొని ఎంపీపీ, జడ్పీటిసి, ఎంపీటీసీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు (ప్రైవేట్, ప్రభుత్వ), జూనియర్ కాలేజీలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు.ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం భోజనం సమయం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి సహపంక్తి భోజనాన్ని కూడా చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలో సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ లను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే పిల్లలు ప్రభుత్వం అందించిన యూనిఫామ్ ధరించి పాల్గొంటారన్నారు. తల్లికి వందనం కింద తల్లుల ఖాతాలో మొత్తాలను ఇదివరకే జమ చేయడం జరిగిందన్నారు. ఆధార్ అప్డేట్ చేయని వారికి పదో తారీకు లోపు అప్డేట్ చేసుకుంటే సదరు మొత్తాలు వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటా మన్నారు. ఆధార్ తదితర సాంకేతిక సమస్యలతో జమ కాని వారికి మరో రెండు,మూడు వారాల్లోపు వాటిని సరిచేసి వారి ఖాతాల్లో సంబంధిత మొత్తాలను జమ అయ్యేలా చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు "ఏక్ పేడ్ మాకే నామ్ పర్"అంటే తల్లి పేరుతో ఒక మొక్కను కూడా అందించి నాటడం జరుగుతుందన్నారు. విద్యావ్యవస్థలో తల్లిదండ్రులను పిలిచిన దాఖలాలు గతంలో లేదని ,అయితే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మాత్రం పిల్లల తల్లిదండ్రులు పిలిపించి కార్యక్రమం చేసేవారని, గత ఏడాది నుంచి రాష్ట్ర ప్రభుత్వం కూడా తల్లిదండ్రులని ఆహ్వానించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఏ పాఠశాలను కూడా మూసి వేయడం జరగదని, ఒకటి, రెండవ తరగతి తర్వాత ఎక్కువ దూరం ఉంటే అలాంటి విద్యార్థులకు నెలకు 600 రూపాయల చొప్పున రవాణా చార్జీని కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ అంశంలో జరగనున్న మంచిని గురించి ప్రజలకు కూడా వివరించడం జరుగుతుందన్నారు.

## మెరుగైన న్యాయ సేవలు అందిస్తాం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** కక్షీదారులకు మెరుగైన సేవలు అందిస్తామని, దోషులకు శిక్ష పడేలా కృషి చేస్తామని నూతనంగా నియమితులైన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రామకృష్ణ, బాలాజీ తెలిపారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన రామకృష్ణ, ఆరవ అదనపు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన బాలాజీ మాట్లాడుతూ తమపై నమ్మకంతో కూటమి ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను నిస్వార్ధంగా నిర్వహించి, బాధితులకు న్యాయం జరిగేలా పోరాడతామని, నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపడతామని, తమకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, న్యాయశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం



**పెద్దపంజాణి , మేజర్‌న్యూస్:** మండలంలోని కరసనపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరకాల పాలనలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై గ్రామస్తుల అభిప్రాయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఇప్పటిదాకా అందించిన ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణి చేశారు. స్థానికంగా గల డ్రైనేజీ, విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు ఆయన దృష్టికి రాగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహా పూర్ణావతి అమ్మవారికి పుష్పాభిషేకం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాయల చెరువు సమీపంలో శ్రీ శక్తి పీఠంలో జరుగుతున్న శ్రీ వారాహి నవ రాత్రులు ముగింపు సందర్భంగా శనివారం భక్తిశ్రద్ధలతో మహా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. 108 రకాల విశిష్ట సుగంధ పరమళ్లి వేదమంత్ర ప్రోత్స రణాల నడుమ కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహా స్వామి మంత్ర మహేశ్వరి రమ్యానంద భారతి స్వాములు పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నే మాతాజీ రమ్యానంద భారత స్వామికి 500 కేజీలతో వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయానికి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయుడు డాన్స్ అకాడమీకి విచ్చేసిన ఆస్కార్ అవార్డు గ్రహీత ప్రేమ్ రక్షిత్ మాస్టర్



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలో షార్ బస్టాండ్ సమీపంలో ఉన్న రాయుడు డాన్స్ అకాడమీ 15వ వార్షికోత్సవ వేడుకలు రాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆస్కార్ అవార్డు గ్రహీత ప్రేమ్ రక్షిత్ మాస్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ్ రక్షిత్ మాస్టర్ రాయుడు మాస్టర్ 15 సంవత్సరాలుగా అకాడమీని విజయవంతంగా నడుపుతూ, స్థానిక ప్రతిభను వెలికితీసి ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకలో మాస్టారు పాల్గొనడంతో సూళ్లూరుపేట ప్రాంతానికి చెందిన విద్యార్థులు, కళాకారులు మరియు నృత్యాభిమానులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆస్కార్ అవార్డు గ్రహీత ప్రేమ్ రక్షిత్ మాస్టర్ కి రాయుడు డాన్స్ అకాడమీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ ఉద్యోగులు తమ డిమాండ్లు సాధన కు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వద్ద ఉన్న పదోన్నతులు సంబంధించిన అనుమతులు వెంటనే ఇవ్వాలి అని తెలిపారు. పిఆర్సి సంబంధించి కమిటీ నియమించాలి అని తెలిపారు. ఐ.ఆర్.డి.ఏ. బకాయిలు చెలించాలి. కొత్త బస్సులు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా కొనాలి అని తెలిపారు. లీవు డబ్బులు వెంటనే చెల్లించాలి అని తెలిపారు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.నరసింహులు, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ .ఎస్. ఆర్. కుమార్, డిపో అధ్యక్షుడు జి.పి.ఎస్. అచ్చారి. డిపో కార్యదర్శి పి.ఎస్. కుమార్. సి.సి.రావు, ఎస్. కుప్పయ్య, టి.ఎల్. మూర్తి, పి.ఎస్. ప్రసాద్, ఎస్.జి.చంద్ర, కె. ఆర్. కృష్ణ, బి.ఈశ్వరయ్య, పి.పట్టాభి, అరుముగం, ఉమాపతి, కె. ఏ. కుమార్. గ్యారేజి అధ్యక్షులు మురళి, గ్యారేజి కార్యదర్శి రోశయ్య ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలు అపహరించే ముఠా అరెస్ట్..

### 6 లక్షల,72 వేల విలువచేసే గొర్రెలు, మేకలు స్వాధీనం..



**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గొర్రెలు మేకలను దొంగలించే ఐదు మంది ముఠా సభ్యులను శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చంద్రగిరి డిఎస్పి ప్రసాద్ తెలిపారు. తిరుచానూరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను డీఎస్పీ వెల్లడించారు. ఏనుగు దాటి మణికంఠ, చల్లా చందు, అవిలాల జయకృష్ణ, వక్కల నవీన్ కుమార్, నెన్నూరు నితిన్ లు ఐదు మంది ఒక ముఠాగా ఏర్పడి రామచంద్రపురం రేణిగుంట వడమాల పేట ఏర్పేడు చంద్రగిరి మండలాల్లోని చుట్టుపక్కల ప్రాంతాలలో ఇళ్ల వద్ద కట్టేసిన మేకలు గొర్రెలను అపహరించుకొని తీసుకు వెళ్లేవారు. ఆయా గ్రామాలలో 12 మంది రైతులకు చెందిన రెండు నెలల కాలంలో 45 గొర్రెలు అపహరణకు గురైనట్లు యజమానులు ఆయా పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ముఠాలోని ఐదు మంది సభ్యులు ఈనెల మూడవ తేదీ కరకంబాడి రోడ్డులో ఓ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఒక కారులో రెండు మేకలను దాని వెనుక రెండు మోటార్ సైకిల్ సహాయంతో తీసుకుపోతున్న ఐదు తిరుచానూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీసులు తమదైన శైలిలో విచారించడంతో ఇటీవల పోయిన మేకలు గొర్రెలను ఈ ముఠానే అపహరించినట్లు విచారణలో తేలింది. ఇటీవల తిరుపతి రూరల్ మండలం తన పల్లి పంచాయతీ నల్లమాని కాలువకు చెందిన వ్యవసాయ పొలంలో చంద్రశేఖర్ రెడ్డి కి చెందిన 2 మేకలు చోరీకి గురయ్యాయి. దీంతో ఆయన తిరుచానూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి పోలీసులు కేసును ఛాలెంజ్ గా తీసుకొని చేదించారు. నిందితుల వద్ద నుండి ఆరు లక్షల 72,000 విలువ చేసే 45 మేకలు గొర్రెలతో పాటు రెండు మోటారుసైకిళ్లను ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేదించడంలో విశేష ప్రతిభ కనబరిచిన తిరుచానూరు సిఐ సునీల్ కుమార్, ఎస్సైలు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి ప్రత్యేక రివార్డులను ప్రకటించారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



**యాదమరి, మేజర్‌న్యూస్:** రానున్న వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ముప్పు పొంచి ఉండే అవకాశం ఉందని ప్రజలు ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలని డా.సూచించారు. శనివారం ఆయన మండల పరిది జంగాలపల్లి లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలని అన్నారు.ఈ సమయంలో డెంగ్యూ,మలేరియా వంటి జ్వరాలు ముప్పేట దాడి చేసే ఆస్కారం ఉందని చెప్పారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని శుభ్రతను పాటించాలని కోరారు.గ్రామంలోని ప్రజలు అనారోగ్య బారిన పడితే వ్యయ ప్రయాసలకోర్చి చికిత్సల నిమిత్తం సోదోర ప్రాంతాలకు వెళ్ళనవసారం లేదని చెప్పారు.మన గ్రామానికి 104 సంచార వైద్య వాహనం ద్వారా వైద్య సిబ్బంది వస్తారని అన్నారు.వారు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అందుకనుగుణంగా మందులను ఉచితంగా అందజేస్తారు అని చెప్పారు.గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు.పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు చేయించుకోవాలని చెప్పారు.అనంతరం గ్రామంలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస మూర్తి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో వన వేణుగోపాల స్వామి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి విశేషపూజలు చేశారు.స్వామివారినిప్రత్యేకంగా శనివారం అలంకరించారు. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## మైనర్ బాలిక ఆత్మహత్య

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రేమించిన యువకుడి తల్లిదండ్రులు 17 సంవత్సరాల మైనర్ బాలికను తీవ్రంగా మందలించడంతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మావతి నగర్ లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు 17 సంవత్సరాల బాలిక, కుటుంబ సభ్యులతో కలిసి పద్మావతి నగర్ లో నివాసం ఉంటున్నారు. అదే ప్రాంతానికి చెందిన నవీన్‌తో ఆ మైనర్ బాలిక ప్రేమలో పడింది. ఈ విషయం ఇరు కుటుంబాలకు తెలియడంతో గత కొంతకాలంగా మనస్పర్థలు ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో నవీన్ కుటుంబం పద్మావతి నగర్ నుండి వేరే ప్రాంతానికి వెళ్లిపోయారు. మైనర్ బాలికనుండి ప్రియుడు నవీన్ సెల్ ఫోన్ కు మెసేజ్ లు రావడంతో గమనించిన నవీన్ తల్లిదండ్రులు బాలికను తీవ్రంగా మందలించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన బాలిక గురువారం ఆత్మహత్యకు పాల్పడింది. బాలిక తండ్రి చిన్నప్ప ఫిర్యాదు మేరకు ప్రియుడు నవీన్, కుటుంబ సభ్యులు సుశీల, కన్నెమ్మ లపై తిరుచానూరు సిఐ సునీల్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని బసవయ్యపాలెం పంచాయతీ జ్ఞానం కండ్రిగలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రావెళ్ల మునిరాజా నాయుడు తెలుగుదేశం నేత కన్నెల్లి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## వైఎస్ఆర్సీపి ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా శ్యామ్ రాజ్



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి ఎస్ఆర్ పురం మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా 49 కొత్త పల్లి మిట్ట గ్రామానికి చెందిన పి శ్యామ్ రాజ్ ను నియమించినట్లు మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి నియోజకవర్గం ఇన్చార్జి కృపా లక్ష్మి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో శనివారం ఒక ప్రకటన విడుదల చేసినారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు పదవి రావడానికి కృషి చేసిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి చిత్తూరు గంగాధర నెల్లూరు వైసీపీ ఇన్చార్జులు ఎంసీ విజయానంద రెడ్డి కృపాలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు తనపై నమ్మకం ఉంచి తనకు మండల పదవి ఇచ్చిన పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని అలాగే తన వంతు పార్టీకి కష్టపడి పనిచేసి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తానని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**తడ మేజర్‌న్యూస్:** తడ సమీపంలోని శ్రీ సిటీ జీరో పాయింట్ వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది నెల్లూరు నుండి చెన్నై వెళుతున్న లారీ ముందు వెళ్తున్న ఐరన్ రాడ్ లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది దీంతో ఐరన్ రాడ్ వెనుక ఉన్న లారీ క్యాబిన్లోకి ఇనుప రాడ్లు చేర్చుకుపోవడంతో వెనక ఉన్న డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి సమాచారం అందుకున్న తడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ను బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ఘటనతో హైవేపై ట్రాఫిక్ స్తంభించుకోవడంతో పోలీసులు దగ్గరుండి ట్రాఫిక్ ను నియంత్రించారు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు తడ ఎస్ఐ కే కొండప్ప నాయుడు తెలిపారు.

## బిసిల ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** నేడు ఇందిరా మైదానంలో 4 గంటల నుండి 6 గంటల వరకు ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరగనున్న బీసీల ఆత్మ గౌరవ భరోసా సభను విజయవంతం చేయాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజుగౌడ్, అంబేద్కర్ పూలే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరసారత్నం పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా శనివారం స్థానిక పెద్దకాపు లేఔట్ లోని ఎస్ ఎల్ ఎస్ రెసిడెన్సి హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్లూరి నాగరాజు గౌడ్ మాట్లాడారు. ఇందిరా మైదానంలో కని విని ఎరుగని రీతిలో బీసీల ఆత్మగౌరవ భరోసా సభ జరగనుంది అన్నారు. ఈ సభకు నలుగురు రాష్ట్ర బీసీమంత్రులు హాజరుకానున్నారని తెలియజేశారు. మధ్యాహ్నం 2 గంటలకు బాలాజీ కాలనీలోని పూలే విగ్రహం నుండి బీసీ సోదరులు సోదరీమణులు యువత ర్యాలీగా ఇందిరా మైదానానికి చేరుకుంటారని తెలియజేశారు. ఈ సభకు మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు ఎంపీలు స్థానిక నాయకులు హాజరుకానున్నారని, రాష్ట్రంలోని బి సి ఎస్ సి ఎస్ టి మైనార్టీ సోదరులు సోదరీమణులు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సోదరులు అసోసియేషన్ సంఘం నేతలు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండి



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఈనెల 9న అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘ నేతలు పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి లోకేష్ ఆధ్వర్యంలో ఐఎఫ్టియు కార్యాలయంలో శనివారం అఖిలపక్ష విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందులో ఏపీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రియాదవ్, వై.ఎస్.ఆర్.ఎస్.యూ యూనివర్సిటీ ప్రెసిడెంట్ మన్నం.ప్రేమ్ కుమార్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఓ.బి.సి తిరుపతి జిల్లా అధ్యక్షులు కె.తిరుమలేష్, బి.డి.వి.ఎస్ వ్యవస్థాపకులు కె.యుగంధర్, ఏ.పీ.వి.హెచ్.ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎం.ముని, బీసీ సంక్షేమ సంఘం ఎం.నాగేంద్ర పాల్గొని మద్దతు తెలియజేశారు.

## సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఈనెల 9వ తేదీన జరగున్న దేశవ్యాప్త సమ్మెకు మద్దతగా శనివారం వెటర్నరీ యూనివర్సిటీలో ఆప్కాస్, సీఐటీయూ, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల ఫలితంగా దేశంలోని కార్మికులు బతుకులు చిన్నాభిన్నమవుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ విధానాలకు వ్యతిరేకంగా 9న జరగనున్న సమ్మె కోసం కార్మికులంతా ఒక తాటి పైకి రావాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు కనీస వేతనం దొరకని దుర్భర స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవితాలు మాత్రం మారట్లేదని మండిపడ్డారు. ఇందులో ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.చిన్న బాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర, కాంట్రాక్ట్, ఉద్యోగుల జిల్లా జేఏసీ చైర్మన్ నాగ వెంకటేష్, నాయకులు సుభహాన్ బాబు, కార్మికులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎస్వీ వెటర్నరీ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ జునోసిస్ దినోత్సవ సందర్భంగా పెంపుడు శునకాలకు, పిల్లులకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతిరామయ్య ఒక ప్రటనలో తెలిపారు. వెటర్నరీ కళాశాల, తాతాయ్యగుంట పశువైద్య శాలలోను ఆదివారం 9గంటల నుంచి ఉచిత టీకాలు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. పెంపుడు శునకాలు, పిల్లులు కలిగిన యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్షతగాత్రులను పరామర్శించిన తహశీల్దార్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులను పరామర్శించిన తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి. ప్రమాదంలో గాయపడి అమర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకునేలా వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## 8న జిల్లా పురుషుల,మహిళల బేస్ బాల్ జట్ల ఎంపిక

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఈనెల 8వ తేదీ మంగళవారం స్థానిక మంగళం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (మంగళం ట్రెండ్స్) మైదానం నందు తిరుపతి జిల్లా పురుషుల, మహిళల బేస్ బాల్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బేస్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సోము రవికుమార్, సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపిక పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.కేశవులు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలకు వారి సొంత క్రీడా పరికరాలతో హాజరుకావాలని తెలిపారు.ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు ఈనెల 12 నుంచి 14 వరకు సత్యసాయి జిల్లా కదిరిలో నిర్వహించే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొంటారని వారు వివరించారు.అక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు మహారాష్ట్రలోని అమరావతిలో నిర్వహించే జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు.

## 7న ఐటిఐలో జాబ్ మేళా

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో జూలై 7న ఉదయం 9:30 గంటలకుజాబ్ మేళా నిర్వహించనున్నట్లు సంస్థ ప్రధాన అధికారి సుబ్రమణ్యం తెలిపారు. ఐటిఐ పాసైన నిరుద్యోగులు 18 సంవత్సరాలు పైబడిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు తమ ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని కోరారు.

## డిప్యూటీ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** డిప్యూటీ ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ తిరుపతి రూరల్ పెరుమాళ్ గ్రామ పంచాయతీ నుండి బదిలీ పై వచ్చిన ఆయనకు ఎంపీడీఓ కార్యాలయసిబ్బంది వరదయ్యపాలెం ఈ ఓ బసిరెడ్డి, బత్తల వల్ల పంచాయతీ కార్యదర్శి యూసఫ్ ఖాన్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

## అన్ని శాఖల సహకారంతో అభివృద్ధి చేపడతాం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు మండల పరిధిలో అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బంది సహకారంతో అభివృద్ధి చేస్తామని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. శనివారం నగరం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని అది కారులు, రాజకీయ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మండల పరిధిలోని సమస్యలను గూర్చి, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ సెల్వరాజ్, తాసిల్దార్ ప్రసాద్ ఇతర అధికారులు ప్రభుత్వ సిబ్బంది రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ ఆశయాలే మా ఆశయాలు



తొట్టంబేడు, మేజర్‌న్యూస్: ఏపీ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయంతో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో మన పర్యావరణం మన బాధ్యత" అనే కార్యక్రమం ద్వారా నెలలో మొదటి శనివారం. మూడవ శనివారం రోజున మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొదటి శనివారం తొట్టంబేడు మండలం గురుకుల పాలెం లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, పేట చిరంజీవి, ప్రదీప్ కుమార్, ప్రభాకర్, మనీ, చందు, వంశి, చందు, తదితరులు పాల్గొన్నారు.

## అక్కుపల్లి లక్ష్మికి మాజీ ఎమ్మెల్యే బియ్యపు శ్రద్ధాంజలి

**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపేట గ్రామం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కుపల్లి లోకేష్ యాదవ్ చిన్నమ్మ అక్కుపల్లి లక్ష్మి ఆకస్మిక మృతి చెందారు. నేడు సీతారాంపేట గ్రామంలోని వారి స్వగృహం నందు లక్ష్మీ పార్థీవదేహానికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షులు నవీన్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు మునికృష్ణారెడ్డి, రాజారెడ్డి, ఏర్పేడు సర్పంచ్ శివయ్య, మునిరత్నం రెడ్డి, గంగయ్య యాదవ్, ప్రభు, లోకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని బి ఎం ఎస్ క్లబ్ ఆవరణంలో ఈనెల 8వ తేదీ మంగళవారం లైన్స్ క్లబ్ ఆఫ్ పుంగనూరు నోబుల్ మదనపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ సభ్యులు తెలిపారు ఈ శిబిరానికి హాజరగువారు ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ పుస్తకము తీసుకురావాలని వారు కోరారు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని అమలుచేసి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ మేకల తిరుమలరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేశూ రు కండ్రిగ గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, పాఠశాలలో మౌలిక వసతులు, తల్లికి వందనం పథకం అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్లు కుటుంబంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద రూ. 13000 వేల రూపాయలను తల్లుల ఖాతాలోకి జమ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రావిళ్ళ గిరి, కోరా హరి ప్రసాద్, ఆర్ నీలకంట చౌదరి, సాయి ప్రసాద్ రెడ్డి, సి రవి, మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన బిజెపి నాయకులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని ఏరియా ఆసుపత్రిని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జగదీష్ రాజు ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. ఆసుపత్రిలో సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకొని ఏదైనా సమస్యలు వుంటే తన దృష్టికి కి తీసుకురామని హాస్పిటల్ చీఫ్ డాక్టర్ హరి గోపాల్ కు తెలిపారు. అందుకు హాస్పిటల్ సిబ్బంది హాస్పిటల్ లో ఉన్న పెండింగ్ వర్క్స్ పూర్తి చేయాలని కోరారు. ఈ విషయాన్ని హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యని పరిష్కరిస్తామని జగదీష్ రాజు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పెద్ద మఠం బాబు, టీవీఎస్ ప్రసాద్, చంద్ర, రాజు, మణి, మొదలియార్, వెంకటరెడ్డి, శివయ్య, ఆదినారాయణ, రమేష్, నాగరాజ, వెంకటేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెదురుకుప్పం ఎంపీడీఓ ఎల్ పురుషోత్తం అన్నారు. శనివారం మండలంలోని నల్ల వెంగనపల్లి పంచాయతీలోని కెవిఎం అగ్రహారంలో జరుగుతున్న ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ వి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ, పారిశుధ్యం, ట్యాంకులు క్లీనింగ్, క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల దగ్గర పారిశుద్ధ్య నిర్వహణ, ఎస్ డబ్ల్యు పీసీ సెడ్‌లో వర్మి కంపోస్ట్ తయారీ లాంటి కార్యక్రమాలను నిర్వహిం చనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహ, సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవ సభ జయప్రదం చేయండి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** స్థానిక ఇందిరా మైదానంలో బీసీ సంఘాలు, ఏపీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేడు జరిగే బీసీల ఆత్మగౌరవ భరోసా సభను జయప్రదం చేయాలని జానపద వృత్తి కళాకారుల సంఘం జాతీయ అధ్యక్షుడు పులిమామిడి యాదగిరి, ప్రధాన కార్యదర్శి తంజావూరు మునీంద్ర జిల్లాలోని కళాకారులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..బీసీల ఆత్మగౌరవ సభకు జానపదవృత్తి కళాకారుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. ఈ సభకు నాయకత్వం వహిస్తున్న టిడిపి సీనియర్ నేత,మాజీ మంత్రి పరసారత్నం పిలుపుమేరకు కే కుమార్ రెడ్డి, బీసీ జాతీయ నాయకుడు ఆల్మన్ రాజు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరు నాగరాజు గౌడ్ నాయకత్వంలో ఈ కార్యక్రమంలో తాము పాల్గొంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్,ఎక్సైజ్ మినిస్టర్ కొల్లు రవీంద్ర,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ తో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,జాతీయ బీసీ నాయకులు, రాష్ట్ర బీసీ నాయకులు,కుల సంఘాల నాయకులు,ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారని ఆయన వివరించారు.కావున ప్రజలందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

## పేదరిక నిర్మూలనే పి4 ధ్యేయం:ఎమ్మెల్యే




**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పి.4 విధానంతో 2029 నాటికి సూళ్లూరుపేట నియోజకవర్గంలో పేదరిక నిర్మూలన చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పి. 4 వి దానాన్ని తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం సూళ్ళూరు పేట నియోజకవర్గంలోని ఆరు మండలాల తాసిల్దార్లు,2 మున్సిపాలిటీ అధికారులు, అన్ని ప్రభుత్వ వివిధ శాఖల అధికారులతో సూళ్లూరుపేట రెవిన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి పర్యవేక్షణలో సమిక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో 139 పంచాయితీలు రెండు మున్సిపాలిటీలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి పి.4 సర్వే చేయడం జరిగిందని, ఇందులో భాగంగా ఎంత మంది పేదలు, నిరు పేదలు, అక్షరాసులు, నిరక్ష రాసులు ఎంత మంది ఉన్నారన్నారు. అయితే పి. 4 విద్యాంతో పేదిరక నిర్మూలన చేయాలని 2047 నాటి పేదరిక నిర్మూలన చేసే విధంగా ముఖ్య మంత్రి ప్రణాలికలను సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట తాసిల్దార్ పి గోపినాధ్ రెడ్డి, తడ తహసిల్దార్ ఎన్.శరత్ బాబు, దొరవారి సత్రం, పెళ్లకూరు, నాయుడుపేట తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్ కే.చిన్నయ్య నాయుడుపేట మున్సిపల్ కమిషనర్, సచివాలయ సిబ్బంది, నియోజక వర్గంలోని అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గన్నారు .

## అతీ... గతీ లేని.. టిడ్కో ఇళ్లు ?

(మొదటిపేజీ తరువాయి)

కోట్లు రూపాయల నిధులు కావాలని ఇంజనీర్లు పేర్కొంటున్నారు. 2025 జూన్ 12 నాటికి రాష్ట్రంలో 1.10 లక్షల ఏటీద్యోళ్లు పూర్తి చేస్తాం. అని కూటమి ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది కాని అదేమీ జరగలేదు ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మౌలిక వసతులు కన్పించి గృహ ప్రవేశాలు చేయిస్తాం అని సీఎం. చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన 44వ సమావేశంలో ఏపీ టిడ్కో ఇళ్ల నిర్మాణాలపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ గతంలో చంద్రబాబు ప్రభుత్వం పట్టణ పేదలకు నివాస సౌకర్యం కల్పించాలనే సదుద్దేసంతో ప్రధానమంత్రి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీము కింద పట్టణవాసులకు, ఇటుకలు పిల్లర్లు లేకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టారు, కానీ టీడీపీ ప్రభుత్వం కొన్ని నెలలకే దిగిపోయింది. వైసీపీ ప్రభుత్వం రాగానే నిర్మాణాలు మొదలు పెట్టలేదు అసంపూర్ణమైన ఇళ్లకు మౌలిక వసతులు కల్పించి ఇవ్వలేదు. టీడీపీ ప్రభుత్వం మొదలు పెట్టిన పనులను మేము కొనసాగించడమేమిటని వైసీపీ ప్రభుత్వం ఆ స్కీములకు సంబందించి మొత్తం నిలుపు దల చేసింది. కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాదైన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంవత్సర కాలంలో సాధించిన విజయాలు చెప్పుకొని రాబోయే నాలుగేళ్లలో చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధిపై ప్రణాళికలు సిద్ధం చేయడం అభినందించాల్సిన విషయమైతే , గత వైసీపీ హయాంలో ఐదేళ్లు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన ఏపీ టిడ్కో ఇళ్లపై దృష్టి పెట్టకపోవడం విమర్శలకు తావిస్తున్నది. కూటమి ప్రభుత్వం ఈ ఏడాదిలో ఈ మాత్రం పూర్తిస్థాయిలో వసతులు కల్పించలేదు. ఇలాంటి ఇళ్లలోకి వెళ్లడానికి లబ్దిదారులు ఆసక్తి చూపడం లేదు. ఉమ్మడి తిరుపతి జిల్లాలో పంపకానికి సిద్ధంగా ఉన్న ఇళ్లు అసంపూర్తిగా ఉండడంతో నిరుపయోగంగా మారాయి. ఇల్లు ఎక్కడుందో చూపకపోయినా నెల కంతులు కట్టాలంటూ బ్యాంకులు వాళ్లు నోటీసులు పంపుతున్నారు. టిడ్కో ఇళ్ల దుస్థితిపై " సూర్య " ప్రత్యేక కథనం.

**కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అదే పరిస్థితి...** తాగునీరు విద్యుత్ రోడ్డు, పాఠశాల, వైద్యశాల, రవాణా సౌకర్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇచ్చిన ఇళ్లలో చేరడానికి లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. నిర్మాణాలు పూర్తయినా పంపిణీకి నోచుకోలేదు టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే లబ్దిదారుల్లో ఆశలు చిగురించాయి. ఆరు నెలలు లేకుంటే ఏడాదిలోగా అన్నా టిడ్కో ఇళ్ళలో గృహ ప్రవేశాలు చేయిస్తారని లబ్ధిదారులు ఆశించారు అయితే కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేజీలు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారే తప్ప టిడ్కో ఇళ్ళపై దృష్టి సారించకపోవడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**నెల కంతులు కట్టమని బ్యాంకు వారు నోటీసులు...** ఇళ్లను మూడు కేటగిర్లో నిర్మించి లబ్దిదారుల వాటా కింద డిపాజిట్ తీసుకున్నారు. వివిధ బ్యాంకులు లబ్దిదారుల పేరిట రుణాలు మంజూరు చేశాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏ కేటగిరి ఇళ్లను పూర్తిగా ఉచితంగా ఇస్తామని స్పష్టమైన -హామీ ఇచ్చారు. మిగిలిన రెండు కేటగిరీల ఇళ్లను లబ్ధిదారులు రూ. 3,906 చొప్పన నెల కంతులు చెల్లించాల్సి ఉంది. నగర పాలక సంస్థ, మున్సిపాలిటీ రికార్డులు ప్రకారం అర్హులైన వారికి తప్పకుండా ఇళ్లను ఇవ్వాలి.

**ఉమ్మడి జిల్లాలో టిడ్కో ఇళ్ల పురోగతి వివరాలు...** నగరం /పట్టణాలలో నెల కంతులు కట్టాలని బ్యాంకుల నుంచి నోటీసులు రావడంతో లబ్ది దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లే చూపలేదు పలేదు. నెల కంతురెలా కట్టాలని ప్రశ్ని స్తున్నారు. ఇప్పటికైనా పాలక పెద్దలు స్పందించి అర్హులైన లబ్ధికారులకు ఇళ్లను పంపిణీ చేయాలని అక్కడే నివాసం ఉండేలా తాగునీరు, విద్యుత్, రోడ్డు వంటి సౌకర్యాలతో పాటు పాఠశాల, ఆస్పత్రి, రవాణా. అంగన్వాడి కేంద్రాలు, షాపింగ్ కాంప్లెక్స్ వంటి సౌకర్యాలు సమకూర్చాలని కోరుతున్నారు. జిల్లాల్లో పెండింగ్ బిల్లులు, బ్యాలెన్స్ పనులకు దాదాపు కోట్లు రూపాయలు అవసరం. మౌలిక వసతుల కోసం బకాయి బకాయి బిల్లులు చెల్లించగానే పనులు చేపడుతామని కాంట్రాక్టర్లు అంటున్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## దెబ్బకు దిమ్మ తిరిగింది..!

(మొదటిపేజీ తరువాయి)


డిగ్రీ కోర్సులలో డబుల్ మేజర్ సబ్జెక్ట్ విధానానికి, మల్టీ డిసెప్లేనరీ విధానానికి పెద్ద తేడా లేదని ప్రైవేటు కళాశాలలు, మేధావులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానానంతోనే విద్యార్థులకు, అటు కళాశాలలకు ఎంతో ఉపయోగకరమని వారు వాధిస్తున్నారు. డబుల్ మేజర్ విధానంతో అధ్యాపకుల కొరత, నూతన అధ్యాపకుల నియామకం, కళాశాలలలో ల్యాబ్ సౌకర్యాలు ఇప్పటికిప్పుడు సమకూర్చుకోవడం సాధ్యం కాదని ఈ విధానం తలనొప్పితో పాటు భారీ ఖర్చుతో కూడుకున్నదని ప్రభుత్వానికి విన్నవించారు. ఇది విద్యావ్యవస్థకు పెను ముప్పులా తయారవుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటు ప్రభుత్వ కళాశాలలు మాత్రం డబుల్ మేజర్ విధానం ప్రవేశపెడితే అడ్మిషన్లు పెరుగుతాయని అభిప్రాయాన్ని వెల్లిడిస్తున్నారు.

### ఇక సింగిల్ మేజరే...!

డిగ్రీ కోర్సులలో డబుల్ మేజర్ విధానంపై పెద్ద ఎత్తున విమర్శలు, ఆటంకాలు ఎదురుకావడంతో పలు మార్లు ఉన్నత విద్యామండలి చర్చలు జరిపింది. ప్రైవేటు కళాశాలలతో పాటు విద్యావేత్తల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదురుకావడంతో ఉన్నత విద్యామండలి దిక్కుతోచని స్థితిలో పడింది. దీంతో గత ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానాన్ని కొనసాగించేందుకు ప్రాథమికంగా నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఇంకా పూర్తి స్థాయిలో నిర్ణయం వెలువడించాల్సి ఉంది.

### త్వరలో నోటిఫికేషన్....

డిగ్రీ నోటిఫికేషన్ కోసం జిల్లా వ్యాప్తంగా సుమారు 40వేల మంది విద్యార్థులు గత మూడు మాసాలుగా ఎదురు చూస్తున్నారు. ఏప్రిల్ నెలలో ఇంటర్ ఫలితాలు విడుదలైనా ఇంతవరకు డిగ్రీ ప్రవేశాలపై ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకోకపోవడంతో దారుణమని విద్యార్థులు వాపోతున్నారు. డుబుల్. సింగిల్ మేజర్ సబ్జెక్టుల విధానంపై ఏటూ తేల్చుకోలేక సందిగ్ధంలో పడ్డ ప్రభుత్వం నోటిఫికేషన్ను విడుదల చేసే విషయంలో ఆలస్యం చేస్తోంది. కాగా ఈనెల 6వ తేదీ నుంచి ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చరల్ ప్రవేశాలకోసం ఈఏపీ సెట్ కౌన్సిలింగ్ ప్రక్రియకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయి. తొలివిడత ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ పూర్తి అయిన తర్వాత నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.


పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116





## అలరించి దుర్యోధన వధ ఘట్టం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు శనివారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పుష్కరి నుండి తీర్థం తీసుకుని వచ్చి అభిషేక నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం కీర్తిశేషులు భారతమ్మ, లోకనాథ నాయుడు వారి జ్ఞాపకార్థం కోసం హరిత ప్రసాద్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి 2003 సంవత్సరం చదివిన పూర్వ విద్యార్థులచే అన్నదాన కార్యక్రమం, మధ్యాహ్నం ఆలయం వద్ద భాగవతా దారిని రెడ్డమ్మ వారిచే దుర్యోధన వద ఘట్టాన్ని హరికథలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ వద్ద దుర్యోధన వద నాటకం అలరించింది, భీముడు దుర్యోధనుడు యుద్ధంలో భాగంగా బొమ్మలు మీద తలపడిన దృశ్యాలను అందరినీ ఆకట్టుకుంది, రాత్రి వీధి నాటకం వెంకటేశ్వర నాట్య కళామండలి కిరణ్ కుమార్ వారిచే వీధి నాటకం నిర్వహించారు. ఆలయము చుట్టూ గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. రాత్రి స్వామి అమ్మవాలను ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం భక్తులు కర్పూర హారతి ముక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, ఉభయదారులుగా తూర్పు వీధికి చెందినవారు,నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మండలంలో ఉన్న మామిడి రైతుల సమస్యలను పరిష్కరించాలి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఏపీ సి సి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు కార్వేటినగరం మండలం అన్నూరు వద్దగల ఏ బి సి గుజ్జు పరిశ్రమ వద్ద మామిడి రైతులు ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులు, అదేవిధంగా కొందరు బ్రోకర్లు ఫ్యాక్టరీ యాజమాన్యంతో కలిసి నకిలీ టోకెన్లు సృష్టించి అడ్డదారిలో అక్రమంగా మామిడి సరఫరా చేస్తున్నటువంటి దోపిడి వ్యవస్థ బట్టబయలైన విషయాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ వారి జిల్లా కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, కలెక్టర్ స్పందించి వెంటనే ఏబీసీ ఫ్రూట్ యాజమాన్యం మీద మరియు నకిలీ టోకెన్లతో వ్యాపారం చేసిన దళారుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కావున చిత్తూరు జిల్లా కలెక్టర్ వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శకుంతలమ్మ మృతదేహానికి నివాళులర్పించిన జనసేన నాయకులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం గ్రామపంచాయతీ, కె.ఆర్ వాటర్ సప్లై అధినేత కమలాకర్ రెడ్డి మాతృమూర్తి శకుంతలమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించి., కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, జీడీ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న. ఈ కార్యక్రమంలో కార్వేటి నగర్ టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, వైస్ ప్రెసిడెంట్ సూర్య నరసింహులు, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న కుమార్తె కిరణ్మయి పొన్న ఉన్నారు.



## రాష్ట్రంలో బాడీ బిల్డింగ్ అభివృద్ధికి సహకారం అందిస్తా



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాడీ బిల్డింగ్ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్స్ డైరెక్టర్, గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ స్పష్టం చేశారు.కడప నగరం, రామాంజనేయ పురంలోని శ్రీ సాయి శ్రీనివాస గార్డెన్ నందు ఈనెల 13వ తేదీ ఆదివారం రాష్ట్రస్థాయి ఓపెన్ బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించనున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కడప జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నూనె నగేష్,షేక్ యూనస్ భాషసభ్యులు కలిసి పోటీలకు సంబంధించిన బ్రోచర్ను డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ..ఈ బాడీ బిల్డింగ్ పోటీలలో రాష్ట్ర నలుమూలల నుండి 300 మంది వరకు బాడీ బిల్డర్స్ పాల్గొంటారని అన్నారు.ఈ పోటీల నిర్వహణకు తనవంతు సహాయంగా 55 వేల రూపాయలు విరాళం అందిస్తున్నట్లు చెప్పారు.పోటీలు నిర్వహిస్తున్న "ది కడప జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్",అలాగే "ది ప్రకాశం డిస్ట్రిక్ట్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ "లకు ప్రవీణ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కార్మిక సంఘాల సమ్మెను జయప్రదం చేయండి

**తిరుపతి రెవెన్యూ,మేజర్‌న్యూస్:** అఖిలపక్ష కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో తలపెట్టినటువంటి ఈనెల 9వ తేదీ జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి లోకేష్ ఆధ్వర్యంలో ఐ.ఎఫ్.టి.యూ కార్యాలయంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వై.ఎస్.ఆర్.ఎస్.యూ యూనివర్సిటీ ప్రెసిడెంట్ మన్నం.ప్రేమ్ కుమార్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఏపీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి, ఓ.బి.సి తిరుపతి జిల్లా అధ్యక్షులు కె.తిరుమలేష్, బి.డి.వి.ఎస్ వ్యవస్థాపకులు కె.యుగంధర్, ఏ.పి.వి.హెచ్.ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎం.ముని బీసీ సంక్షేమ సంఘం ఎం.నాగేంద్ర పాల్గొని మద్దతు తెలియజేశారు.



# శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలో ఆదివారం ద్రౌపతి సమేత ధర్మరాజులు స్వామి తిరుణాలలో భాగంగా ఆదివారం అగ్నిగుండం కార్యక్రమం ఉంటుంది. శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడమైనది ట్రాఫిక్ డైవర్షన్ వివరాలు కింది విధంగా ఉన్నాయి అని శ్రీకాళహస్తి డి.ఎస్పి. కె నరసింహ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం ధర్మరాజులు స్వామి ఆలయం వైపుకి 6 వతేదీ ఆదివారం ఉదయం 6 గంటలు నుండి రాత్రి 11 గంటలు వరకు ఎటువంటి వాహనాలను అనుమతించ బడవు. ఎంజీఎం సర్కిల్, డిగ్రీ కాలేజీ వీఎంసి సర్కిల్ నుండి ధర్మరాజులు గుడి వైపు ఎటువంటి వాహనములు అనుమతించ బడదు. పిచ్చాటూరు నుండి శ్రీకాళహస్తికి వచ్చే ఆర్టీసీ బస్సులను డిగ్రీ కాలేజీ నందు వరకే మాత్రమే అనుమతించబడును. అక్కడి నుండి యూటర్న్ చేసుకొని వెనక్కి వెళ్ళాల్సి ఉంటుంది. అక్కడ ప్యాసింజర్ లో దిగి ధర్మరాజులు గుడి వైపు నడుచుకుంటూ వారి గమ్య స్థానాలకు చేరుకోవాల్సి ఉంటుంది. శ్రీకాళహస్తి పట్టణం లోనికి వెళ్ల వలసిన ద్విచక్ర వాహనాలు వారు తెలుగుగంగ కాలనీ, ఎన్టీఆర్ నగర్ మీదగా పట్టణంలోకి పోవాలి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, మొదలుగునవి పట్టణంలోకి ప్రవేశించాలంటే ఆర్ సి పి స్కూల్ వద్ద నుంచి చిలకా వారి కండ్రిగ, ఎంజీఎం హాస్పిటల్ మీదగా బైపాస్ నుంచి వెళ్లి శ్రీకాళహస్తి పట్టణంలోకి పోవాలి. శ్రీకాళహస్తి పట్టణం నుంచి వీఎంసి సర్కిల్ మీద నుంచి పిచ్చాటూరు కే విబి పురం వైపు ఎలాంటి వాహనాలకు అనుమతి లేదు. పిచ్చాటూరు వెళ్లవలసిన వారు సన్నిధి వీధి మీదుగా వేడాం రామాపురం డ్యామ్ మీదగా పోవాలి. లేదా ప్రభుత్వ హాస్పిటల్ మీదగా బైపాస్ చేరుకొని ఎంజీఎం హాస్పిటల్, చిలకా వారి కండ్రిగ ఆర్ సి పి స్కూల్ మీదగా పోవాలి. ఆర్టీసీ బస్టాండ్ నుంచి తిరుపతికి వెళ్లే వాహనాలను ఆర్టీసీ బస్టాండ్ వీఎంసి సర్కిల్ మీదగా అనుమతి లేదు వీరు ఆర్టీసీ బస్టాండ్ నుంచి సీతాలమ్మ గుడి మీదుగా గాని లేదా గవర్నమెంట్ హాస్పిటల్ మీదగా గాని బైపాస్ చేరుకొని తిరుపతికి పోవాలి. తడ నుండి బి ఎన్ కండ్రిగ మీదుగా శ్రీకాళహస్తి వచ్చే వాహనాలు ఎంజీఎం హాస్పిటల్ సర్కిల్, మీదుగా బైపాస్ మార్గం గుండా గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు ద్వారా బస్టాండ్ లోకి చేరుకోవాలి.



## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మండల పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు నిర్వహించారు. మండలం లోని సురేంద్రనగరం, డిఎం పురం, కేయంపురం పంచాయతీలలో ఇంటింటికి వెళ్ళి ప్రజల యోగ క్షేమాలు తెలుసుకుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలో మండలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరిస్తూ, వాటికి సంబంధించిన కరపత్రాలను పంచారు. అదే విధంగా స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ ఆదేశాల మేరకు గ్రామాల్లో నిర్వహించారు. పంచాయ తీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తమ్ముడు రాజా, మండల ప్రధాన కార్యద ర్శి రాజేందర్ రెడ్డి రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి ఎం, జనార్ధన్ రాజు, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమలనాథ్, మాజీ వైస్ ఎంపీపీ రవి కుమార్, జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు. శ్రీనివాసులు నాయుడు, హర్షిత్ రాజు, బాబు, శ్రీనివాసులు నాయుడు, బీగాల రమేష్, అన్నామలై, సురేష్, బాలాజీ, మునిరాజు, కుమార్ రాజు, మాధవ, ధనరాజు, రమేష్, వెంకట ముని, సుమన్ పాల్గొన్నారు.



## 9న జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి

**పెనుమూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో తీవ్రంగా నష్టపోతున్న మామిడి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగరరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన పెనుమూరులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా చిత్తూరు జిల్లాలో రికార్డు స్థాయిలో మామిడి సాగుతోంది అన్నారు. మామిడి పంటపై ఆధారపడి 70 శాతం మంది రైతులు చిత్తూరు జిల్లాలో ఉంటే చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. వెంటనే మామిడి రైతులకు గిట్టుబాటు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది నుంచి అయినా మామిడి రైతులకు పంటకు ముందే ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. సోమవారం పెనుమూరు మండలం శ్రీ పులిగుంటీశ్వర స్వామి దేవస్థానం వద్ద నిర్వహిస్తున్న వైయస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంకు ప్రతి ఒక్కరు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహాసముద్రం సురేష్ రెడ్డి, జడ్పీటిసి దొరస్వామి, గోవిందరెడ్డి, చక్రవర్తి నాయుడు, దూది మోహన్, నవీన్ కుమార్ రెడ్డి, లోకేష్ రెడ్డి, దూది శంకర్, నరసింహారెడ్డి, భూపతి నాయుడు, ఈశ్వర రెడ్డి, దాము, సుధాకర్ రెడ్డి, గంధం ముని, గురుమూర్తి, విశ్వనాథం, పాపయ్య పాల్గొన్నారు.



## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి

**నగరి, మేజర్ న్యూస్:** నగరి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నగిరి విద్యుత్ కార్యాలయం దగ్గర సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15.485 కోట్ల భారం ప్రజలపై మోపింది. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు మోడీ ప్రభుత్వవిధానాలను తీసుకోస్తున్నది. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను మరచి విద్యుత్ చార్జీల భారాలను మోపటం ప్రజలను మోసగించడమే.గతంలో చంద్రబప్రతిపక్షంలో ఉండగా విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నీళ్లుపాల రామకృష్ణ , సిపిఐ మండల సహాయ కార్యదర్శి బందారు శివ, రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, మండల సమైక్య నాయకురాలు సరస్వతి, బొమ్మక్కనల్లమ్మ, లక్ష్మీదేవి, లలితమ్మ, సిపిఐ నాయకులు గోపాల్ నాయక్, ఓబులేసు, తెలిసే నాయక్, కృష్ణమూర్తి, నాగరాజు నాయక్, గోవిందు, ఎల్లప్ప,, తదితరులుపాల్గొన్నారు.






# అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదాం

**ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** అభివృద్ధి లక్ష్యంగా అందరం కలిసి ముందుకు సాగుదామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం అయినా మండలంలోని పెనుబాక, శెనగల మిట్ట గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, కామేష్ యాదవ్, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## మామిడి రైతులపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** మామిడి రైతుల గురించి మాట్లాడే అర్హత వైసిపి పార్టీకి లేదని జిల్లా టిడిపి కార్యదర్శి కృష్ణమ నాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ యాదవ్ అన్నారు. గంగాధర నెల్లూరు మండలంలో మీడియాతో మాట్లాడుతూ రైతులను ఆదుకోవడానికి ప్రత్యేకంగా తన్నుకు 4000 రూపాయలను అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వైసిపి నాయకులు మామిడి రైతులపై అనవసరమైన మాటలు చేయడం తగదని అన్నారు. గత ప్రభుత్వంలో వైసిపి ఎన్నడూ రైతులకు మేలు చేయలేదని మండిపడ్డారు నేడు మామిడి రైతులను ఆదుకోవాలని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు వైసిపి నాయకులు రైతులపై అనవసర మాటలు మానుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నెల్లెపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.



## కంచర్ల రామయ్య నివాళులర్పించిన రాజ్ కుమార్

**కుప్పం, మేజర్ న్యూస్:** శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ విప్, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య సంస్మరణ సభ కందుకూరు ప్రకాశం ఇంజనిరింగ్ కాలేజీ వద్ద కుప్పం మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్ నివాళ్ళు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పాత్రికేయులుగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, పీఈసీని స్థాపించి ఆ ప్రాంత విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను రామయ్య చేరువ చేశారని కొనియాడారు.ఈనాడు రామయ్యగా ప్రసిద్ధులైన ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్ట్ కంచర్ల రామయ్య మృతి బాధాకరమన్నారు. బహుముఖ ప్రతిభాశాలి అయిన రామయ్య వివిధ రంగాల ద్వారా అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు గుడిపల్లి మండల అధ్యక్షుడు బాబు, ప్రతాప్, సతీష్ కుమార్, మున్సిపల్ యువత అధ్యక్షులు బాలు పాల్గొన్నారు.



## జాతీయ లోక్అదాలత్‌లో 203 కేసులు పరిష్కారం

### పలమనేరు సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఆదినారాయణ

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి,మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ క్షణికవేశంలో జరిగిన సంఘటన వలన పలమనేరు పరిధిలోని కోర్టులలో సివిల్, క్రిమినల్ కేసులుగా, బ్యాంకు లోనుల విషయంలో, బియస్‌యన్‌యల్ కేసులు, అన్ని రకాల కేసులను సమరస్యంగా పరిష్కరించు కోవాలని సూచించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గంగా ఎన్నుకొని న్యాయవాదులు, కాక్షిదారులు, పోలీస్ అధికారులు, బ్యాంకు అధికారులు అందరు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి లిఖిత,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్, సీనియర్ న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, పోలీస్, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు మొత్తం 203 కేసులుపరిష్కరించాబడ్డాయి. ఇందులో 16 సివిల్ కేసులు,154 క్రిమినల్ కేసులు, 33 బ్యాంకు కేసులు పరిస్కారం చేయడం జరిగింది. మొత్తం రికవరీ 1 కోటి 13 లక్షల 84 వేల 842 రూపాయలు వచ్చిందన్నారు.



## వైయస్సార్ పార్టీ సంయుక్త కార్యదర్శిగా షేక్ సిరాజ్ భాష

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శిగా శ్రీకాళహస్తి పట్టణం సేక్సరాజ్ భాష నియమితులయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు పదవి ఇచ్చిన వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, మా గురువు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చిత్తూర్ ఉమ్మడి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్‌బాషా కృతజ్ఞతలు తెలిపారు.



## అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదాం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** అభివృద్ధి లక్ష్యంగా అందరం కలిసి ముందుకు సాగుదామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెనుబాక, శెనగల మిట్ట గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు, కామేష్‌యాదవ్, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## భిక్షగాళ్ల పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భిక్షగాళ్ల పరివర్తన కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలకసంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్మైల్ ప్రాజెక్ట్‌లో భాగంగా స్థానిక ముత్యాలరెడ్డి పల్లి వద్ద నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భిక్షగాళ్ల పునరావాస కేంద్రాన్ని శనివారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. అక్కడ ఉన్న వారితో ఎక్కడి నుండి వచ్చారు. పునరావాస కేంద్రంలో వసతులు ఎలా ఉన్నాయి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో భిక్షగాళ్ళు లేకుండా వారిని సరైన మార్గంలో నడిపించేందుకు ఈ పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. నగరంలో ఎక్కడైనా భిక్షగాళ్ళు ఉంటే ఈ కేంద్రంకు తీసుకు రావచ్చని తెలిపారు. వీరికి ఈ కేంద్రంలో అన్ని వసతులు కల్పించి వారికి ఇష్టమైన వృత్తిలో శిక్షణ ఇస్తామని అన్నారు. అనంతరం వారు తిరిగి భిక్షాటన చేయకుండా వారి కాళ్ళ మీద వారు నిలబడేలా శిక్షణ ఇచ్చి పంపుతామని అన్నారు. నగరంలో ఎక్కడైనా భిక్షగాళ్ళు ఉంటే వారిని ముత్యాలరెడ్డిపల్లిలోని పునరావాస కేంద్రానికి తీసుకురావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. అనంతరం ముత్యాలరెడ్డి పల్లి వద్ద గల పార్కును పరిశీలించారు. పార్కులో పాడైన వ్యాయామ, ఆట వస్తువులను మరమ్మత్తులు చేయించి, శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.





## శ్రీవారి అన్న ప్రసాదాలను స్వీకరించడం ఆనందంగా ఉంది : పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి అన్న ప్రసాదాలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. శనివారం హరిప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని వీఐపీ విరామసమయంలో దర్శించుకున్నారు. అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కేంద్రానికి వెళ్లి అన్న ప్రసాదాలను స్వీకరించారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ అన్నప్రసాద్ కేంద్రంలో ఎంతో పరిశుభ్రంగా అక్కడున్న సిబ్బంది భక్తులకు ప్రేమ పూర్వకంగా అడిగడిగి వడ్డించడం ఎంతో ఆనందం గా ఉందన్నారు. శ్రీవారిసేవలో ఉన్న కొంతమంది సేవకులతో మాట్లాడుతూ తిరుమలలో సేవచేయడం శ్రీవారికి సేవ చేసినట్లేనన్నారు.



## ఎమ్మెల్యేను కలసిన డీఎస్పీ ప్రభాకర్

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్, హౌసింగ్ డిఈలు శనివారం ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కలవడానికి సీఎం బందోబస్త్ కారణంగా వీలు కుదరకపోవడంతో డిఎస్పీ తన సిబ్బందితో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక పలమనేరు హౌసింగ్ డీఈ గా విధుల్లో చేరిన వినోద్‌కుమార్ సైతం తన సిబ్బందితో కలిసి వచ్చి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక్కడ డిఈగా పనిచేస్తోన్న స్వామిదాస్ పదవి విరమణ పొందడంతో చిత్తూరు జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వినోద్ కుమార్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పలమనేరు, గంగవరం రూరల్ సీఐలు నరసింహరాజు, మురళీ మోహన్, హౌసింగ్ ఏఈలు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వ తీరును ఎండగడదాం- మాజీమంత్రి



**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని వైయస్ ఆర్ సీపీ కార్యాలయం నందు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ అధ్యక్షతన పలమనేరు అర్బన్, రూరల్ మండలాల వైఎస్ఆర్ సీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వైయస్ ఆర్ సీపీ రిజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, హాజరై రీకాలింగ్ చంద్రబా బూస్ మేనిఫెస్టో "క్యూర్ కోడ్ పోస్టర్" ఆవిష్కరించడం జరిగింది. పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గంలో ఇసుక, మట్టి, గ్రావెల్, మైనింగ్ అక్రమ తవ్వకాలు, అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. అక్రమార్కులు రాత్రింబవళ్లు జేసీబీల, ఇటాచీలు, లారీలు, టిప్పర్లతో ప్రకృతి సంపదను తరలించి సొమ్ముచేసుకునే పనిలో బిజీగా ఉన్నారు. అక్రమార్కులకు అధికారులు తోడయ్యారు. సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే ఇసుక దొరకడం లేదు. ఉచిత ఇసుక గురించి పట్టించుకునే ఎమ్మెల్యేలు అధికారులు కరువయ్యారు. కూటమి నేతలు ప్రభుత్వ, పోరంబోకు, కాలువ, చెరువుపోరంబోకు భూములను ఆక్రమించి సొంతం చేసుకునే పనిలో బిజీ బిజీగా ఉన్నారు. వేరొకరి అనుభవంలో ఉన్నా... దౌర్జన్యంగా లాక్కుంటున్నారు. ఇదేమిటని అడిగితే దౌర్జన్యానికి దిగుతున్నారు. అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు లేవు,ఉన్న కార్డులకు పూర్తి స్థాయిలో సరుకులు ఇవ్వటం లేదు.కేవలం బియ్యం మాత్రం ఇచ్చి చేతులు దులుపుకుంటోంది. ప్రభుత్వంమరో వైపు తల్లికి వందనం ఉచిత గ్యాస్ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. కానీ రెండో ఏడాది ప్రారంభమై ఖరీఫ్ సీజన్ మొదలైనా పైసా విదల్చలేదు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. నిరుద్యోగ భృతి ఉద్యోగా లు ఇతరత్రా హామీలు అమలు చేయని చేతకాని కూటమి ప్రభుత్వ నాయకులని కాలర్ పట్టుకుని నిలదీయ్యవలసిన అవసరం ఉంది. పోలీసు భద్రత లేకుండా వెళితే సుపరిపాలన గురించి ప్రజలే చెబుతారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా త్రికరణ శుద్ధితో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకున్నా కరోనా సమయంలో సైతం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన వైఎస్ జగనన్న విజయం కోసం రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమిష్టిగా పని చేద్దామని వెంకటేగౌడ, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీ రెడ్డెప్ప,పూతలపట్టు మాజీ శాసనసభ్యులు సునీల్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, మండి సుధా, చెంగారెడ్డి, పలమనేరు అర్బన్, రూరల్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతమధు రెడ్డి కు సన్మానం



**వాకాడు,మేజర్ న్యూస్:** వాకాడు మండలం కొండూరు గ్రామం లో శనివారం టీడీపీ మండల కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి ని శాలువా కప్పి, పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. కొండూరు గ్రామం లోని భారీ గా బాణాచంచాలు మారుమో గించారు, టీడీపీ నాయకులు దువ్వూరు జనార్ధన్ రెడ్డి తో పాటు ఆయన అనుచరులు పాల్గున్నారు, ఈ సందర్బంగా దువ్వూరు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మా నేత మధు రెడ్డి 3 వ సారి మండల కన్వీనర్ గా టీడీపీ నియమించినదుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నమన్నారు. ఈ ఘన సన్మానం లో టీడీపీ నాయకులు కార్తీక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండో పట్టణంలో ఉన్న కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం 7వ అడిషనల్ జిల్లా జడ్జి కె.వెంకట నాగ పవన్ అధ్యక్షతన జరిగింది. శనివారం జరిగిన సదస్సులో జిల్లా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని, క్షణికావేశంలో జరిగిన చిన్నచిన్న గొడవల వలన కేసులు పెట్టుకుని, కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ విలువైన కాలాన్ని వృధా చేసుకోకుండా లోక్ అదాలకుల ద్వారా రాజి అయ్యే కేసులను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. రాజి కుదుర్చుకునేందుకు వచ్చిన వారి కేసులను పరిశీలించి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బివి సులోచన రాణి, బార్ ప్రెసిడెంట్ ఉమాశంకర్,న్యాయవాదులు అరవ పార్వతయ్య, కోటేశ్వరరావు, ఎస్.కె మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి




**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అనేక పేర్లతో విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచిందని దీని వలన పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ ఆరోపింఆచరు. శనివారం ఉదయం ఆందోళన కార్యక్రమంలో విద్యుత్ చార్జీల ధరలు తగ్గించాలని గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. స్మార్ట్ మీటర్లు ను వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. ఇకనైనా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సి.వి.ఆర్ కుమార్ , రమేష్ , నారాయణ ,యాకోబు, రాఘవయ్య , వెంకటయ్య , తదితరులు పాల్గొన్నారు.

## 4 గ్రామాలలో ఎమ్మార్పీఎస్ కమిటీలు ఏర్పాటు



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం లోని 4 గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసినట్లు మండలం ఇంచార్జ్ కంటేపల్లి వ ు స్తా న య ్ య తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామ కమిటీల ఏర్పాటులో భాగంగా శనివారం మండలంలోని మల్లాం,చిన్న దరఖాస్తు,జంగాలపల్లి, ఈశ్వరవాక గ్రామాలలో కమిటీలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలియజేసిన మస్తానయ్య ఎన్నికైన ఆయా గ్రామ కమిటీలు,సభ్యులు ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈశ్వరవాక గ్రామ అధ్యక్షులుగా ఎల్లసిరి మహేష్ మాదిగ,ఉపాధ్యక్షులుగా వాసు మాదిగలతో పాటు ఆయా గ్రామాలలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఇంచార్జ్ వర్ల దేవదాస్ మాదిగ, జిల్లా మహిళా అధ్యక్షురాలు మాసవరం విజయలక్ష్మి మాదిగ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# అధ్యాపకులకు ఇంటర్వ్యూలు వెనుక ఆంతర్యమేమిటో?



- ముగిసిన అకడమిక్ కన్సల్టెంట్ల ఇంటర్వ్యూలు
- హాజరైన 241మంది తాత్కాలిక అధ్యాపకులు
- కోత విధించాలని లక్ష్యంగా పెట్టుకుని ఇంటర్వ్యూలు
- ఎవరి భవిష్యత్తు ఏమిటో అర్థంకాని స్థితిలో అధ్యాపకులు



**తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఎస్వీయూలో ఈనెల 1వ తేదీ నుంచి ఆరు రోజుల పాటు అకడమిక్ కన్సల్టెంట్లకు ఫర్ఫార్మెన్స్ రివ్యూ పేరుతో నిర్వహించిన ఇంటర్వ్యూలు శనివారం ముగిశాయి. గతంలో రాష్ట్రంలోని ఏ యూనివర్సిటీలలో జరగని విధంగా ఎస్వీయూలో తాత్కాలిక అధ్యాపకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం వెనుక ఆంతర్యమేమిటో అంటూ వర్సిటీలో పెద్ద ఎత్తున చర్చజరుగుతోంది. ఎలాగైనా అకడమిక్ కన్సల్టెంట్ల విషయంలో కోత విధించాలని లక్ష్యంగా పెట్టుకుని ఇంటర్వ్యూలు నిర్వహించారని, 20 ఏళ్లుగా ఫర్ఫార్మెన్స్ ఇంటర్వ్యూలు నిర్వహించని అధికారులు కొత్తగా రివ్యూలు నిర్వహించడం ఏంటని ఉద్యోగులు, విద్యార్థులు సైతం ఆశ్చర్యపోతున్నారు. ఇంటర్వ్యూల సాకుతో వర్సిటీలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను పెద్ద సంఖ్యలో తొలగించి నూతన నోటిఫికేషన్ ద్వారా తమ అనుచరులను, రాజకీయ నేతల సిఫారసులతో మరి కొందరిని నియమించుకునే ప్రయత్నం చేసేందుకే ఈ ప్రయత్నాలని చర్చజరుగుతోంది. ఇంటర్వ్యూల లోగుట్టు పెరుమాళకెరుక...అంటూ ఫర్ఫార్మెన్స్ రివ్యూకు హాజరైన తాత్కాలిక అధ్యాపకులు గుసగుసలు ఆడుతున్నారు.

**241మందికి ఇంటర్వ్యూలు.....**

ఎస్వీయూ పరిపాలనా భవనంలోని వీసీ ఛాంబర్ లో అకడమిక్ కన్సల్టెంట్ల పనితీరుపై నిర్వహించన ఇంటర్వ్యూలు ఆరు రోజుల పాటు నిర్వహించారు. ఇందులో 48 విభాగాలకు చెందిన 241 మంది తాత్కాలిక ఉద్యోగులు వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, సబ్జెక్ట్ నిపుణులు, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు సమక్షంలో సంబంధిత సబ్జెక్ట్ డెమో ఇచ్చారు.

**విద్యా ప్రమాణాలు పెంచడమే లక్ష్యం....**

ఎస్వీయూ అకడమిక్ కన్సల్టెంట్లకు ఫర్ఫార్మెన్స్ రివ్యూ యూజీసీ నిబంధనల ప్రకారం నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రధానంగా వర్సిటీలో విద్యా ప్రమాణాలను పెంచడమే లక్ష్యం. ఈ సమీక్ష విద్యా సలహాదారులు తమ నైపుణ్యాలను అప్గ్రేడ్ చేసుకోవడానికి, ఆధునిక బోధనా పద్ధతులను అవలంబించడానికి, ఉన్నత విద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉండటానికి ఒక ప్రేరణాత్మక వేదికగా సమీక్ష పనిచేసింది. ఇందులో ఎటువంటి అనుమానాలకు తావులేదు.

## వైభవంగా కోలాట భజన కార్యక్రమం

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్టలో నూతనంగా కోలాట భజన నేర్చుకున్న భక్తులు, శుక్రవారం రాత్రి కొత్తపల్లి గ్రామంలో శ్రీకృష్ణ మందిరం వద్ద శ్రీకృష్ణ మహిళా కోలాట బృందం భజన చేశారు. ఈ భజన బృందానికి స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య, బట్టలు, గజ్జలు, వితరణ చేశారు. కోలాట బృంద గురువు ఏకాంబరం తన బృందంతో స్థానిక సర్పంచి డివి డిల్లయ్య ను సాలువ తో సన్మానించారు. ఈ కోలాట కార్యక్రమాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చారు. ఈ కార్యక్రమంలో నాగమణి, కస్తూరి, శాంతి, గోవర్ధని, శ్రీనివాసులు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్లు ను తొలగించాలని సిపిఐ ధర్నా



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పిలుపు మేరకు ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ ప్రజలపై భారం మోపే స్మార్ట్ మీటర్లులను తొలగించాలని ఎన్నికలు ముందు చంద్రబాబు నాయుడు చేసినటువంటి వాగ్దానాలను అమలు చేయాలని ఒక యూనిట్ కరెంటు చార్జిలు ఒక్క రూపాయికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం ఎడి కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, రూరల్ మండల కార్యదర్శి మించిల శివకుమార్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షురాలు చారులత స్ట్రీట్ వండర్ యూనియన్ నాయకులు మేక జనార్ధన్, రైతు సంఘం నాయకులు మల్లీయ్య, పార్టీ నాయకులు నరసయ్య, రమేష్, ముని, మస్తాన్, ఆటో యూనియన్ నాయకులు తమీం, మహిళా సంఘం నాయకులు మునెమ్మ, గంగమ్మ, సుబ్బా రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సుపరిపాలన చంద్రబాబుతోని సాధ్యం




**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని పండగ వాతావరణాన్ని ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ వీరేపల్లి హరిబాబు నాయుడు అన్నారు. శనివారం పెనుమూరు మండలంలోని గంగమ్మ గారి పల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ వీరేపల్లి హరిబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలు నాయకులతో విజోత్సవాల నిర్వహించారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ సూచనల మేరకు ఈ బహుత్రమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి ప్రతి ఇంటినీ సందర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' హామీల పురోగతిని ప్రజలకు వివరిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, కీలక ప్రాజెక్టుల వివరాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు. ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని కూటమి నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ మండల నాయకులు ఏ సుబ్రహ్మణ్యం నాయుడు, గుంటుపల్లి బాబురెడ్డి, తులసి నాయుడు, రామకృష్ణ, రాజేంద్ర, ప్రతాప్, తదితర పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అలుగోత్సవం... భక్తుల తన్మయం



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అనుబంధంగా చెన్నై మార్గంలో వెలసిన శ్రీ ద్రౌపతి దేవి సమేత ధర్మరాజ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శనివారం కుంభానుగ్రహం (అలుగు) ఉత్సవం నిర్వహించారు. మూలవిరాట్లకు విశేష అభిషేకాలు, పూజల అనంతరం గర్భాలయంలో ఘటమును నిలిపి అంచుపై కత్తిని నిటారుగా నిలిపారు. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం ఆలయావరణంలో ఉత్తర గోగ్రహణం కార్యక్రమం నిర్వహించారు. అర్జున స్వామికి ప్రత్యేక అలంకరణలు చేసి పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి, డిప్యూటీవో కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## స్విమ్స్ లో "నిరంతర వైద్య విద్యా కార్యక్రమం" (సి.ఎం. ఇ.) విజయవంతం

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) మెడికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, రేడియోథెరపీ పాథాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 2.00 గంటలకు శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎం.ఇ)ను





నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా రామ్ తెలియజేశారు. స్విమ్స్ రిజిస్ట్రార్ అపర్ణ ఆర్ బిట్లా, సర్జికల్ అంకాలజీ విభాగాధిపతి డా.మణిలాల్, మెడికల్ అంకాలజీ ఇంఛార్జ్ విభాగాధిపతి డా.భార్గవి, రేడియోషన్ అంకాలజీ విభాగాధిపతి డా౹౹ఎ సుబ్రమణియన్, పాథాలజి విభాగాధిపతి డా.రుక్మాంగధ, ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డా.ప్రవీన్, స్వీకార్ మెడికల్ డైరెక్టర్ డా.ప్రశాంత్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాథాలజి విభాగం అసిస్టెంట్ ప్రొ.డా.బి. శివకుమార్ గారు మాట్లాడుతూ ఎండోమెట్రియల్ క్యాన్సర్ ఇప్పుడు నాలుగు పరమాణు వర్గాలుగా ఏర్పడిందని, అల్ట్రామ్యూటెడ్, అసమాతుల్యత మరమత్తు లోపం, అసాధారణం నిర్దిష్ట మాలిక్యులర్ ప్రొఫైల్. ఈ వర్గీకరణ క్యాన్సర్ జీనోమ్ అట్లాస్ చే అభివృద్ధి చేయబడిందని ప్రొయాక్టివ్ మాలిక్యులర్ రిస్క్ క్లాసిఫైయర్ ఎండోమెట్రియల్ క్యాన్సర్ అంతర్గతంగా శుద్ధి చేయబడుతుందని, ఇది రోగ నిర్ధారణ చికిత్సా వ్యూహాలపై విలువైన సమాచారం అందిస్తుందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. స్వీకార్ మెడికల్ డైరెక్టర్ డా.ప్రశాంత్ గారు మాట్లాడుతూ.. ఎండోమెట్రియల్ క్యాన్సర్ యొక్క శస్త్ర చికిత్స నిర్వహణలో గర్భాశయ తొలగింపు, అండాశయాలు, ఫెలోపియన్ ట్యూబ్ తొలగింపు విభజన ఉంటుందని, ల్యాపరోస్కోపిక్ లేదా రోబోటిక్ సర్జరీల ద్వారా చాలా త్వరగా కోలుకోవడం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. రేడియోషన్ అంకాలజి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఆర్. యామిని కుమార్ మాట్లాడుతూ.. రేడియోథెరపీ, ద్వారా క్యాన్సర్ రోగులలో ఉండే ప్రమాదాన్ని తగ్గించడం కోసం, రేడియోథెరపీ చికిత్స ద్వారా క్యాన్సర్ రోగులకు ఉండే ప్రమాదాన్ని తగ్గిస్తుందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. మెడికల్ అంకాలజి విభాగం అసిస్టెంట్ ప్రొఫెనర్ డా.వి. ఆదిత్య మాట్లాడుతూ... ఇమ్యునోథెరపీ అనేది ఎండోమెట్రియల్ క్యాన్సర్ కు అభివృద్ధి చెందుతున్న చికిత్స, ఇది క్యాన్సర్ కణాలతో పోరాడటానికి శరీరం యొక్క స్వంత రోగనిరోధక వ్యవస్థను ప్రభావితం చేస్తుందని. ఎండోమెట్రియల్ క్యాన్సర్లో ఇమ్యునోథెరపీ క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా రోగనిరోధక వ్యవస్థ యొక్క ప్రతిస్పందనను పెంచడం, కణితులను తగ్గించడం లేదా వాటి పెరుగుదలను మందగించడం వంటి లక్ష్యాలను ఉంటాయని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, రేడియోథెరపి విభాగపు వైద్యులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# చంద్రగిరిలో అరాచక పాలన సాగుతోంది..!

**నాయకుడు లేరని క్యాడర్‌పై దాడి చేస్తారా..?**
**మా క్యాడర్‌ను కాపాడుకోవడానికి మేమున్నాం..**
**అవసరమైతే జగన్మోహన్‌రెడ్డి చంద్రగిరికి వస్తారు**
**దాడి చేసిన వారెవ్వరినీ వదిలే ప్రసక్తి ఉండదు..**
**జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి..**



**చంద్రగిరి,మేజర్ న్యూస్:** చంద్రగిరిలో అరాచక పాలన సాగుతోందనడానికి వరుసగా జరుగుతున్న దాడులే నిదర్శనం.. చంద్రగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నాయకుడు (చెవిరెడ్డి, ఆయన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి) లేరని క్యాడర్‌పై దాడులు చేస్తారా..? మీరు దాడి చేస్తే భయపడి మీకు లొంగిపోతారని ఎలా అనుకుంటున్నారు... ఇక్కడ వున్నది పిరికిపందలు కాదు.. జగన్మోహన్‌రెడ్డి సైనికులు.. మా క్యాడర్‌ను కాపాడుకోవడానికి మేమంతా వున్నాం.. అవసరమైతే జగన్మోహన్‌రెడ్డి చంద్రగిరికి వస్తారు.. రేపు మా పార్టీ అధికారంలోకి వచ్చాక చెవిరెడ్డి చేతుల్లో నుంచి మిమ్మల్ని ఎవ్వరు కాపాడలేరు.. ఇప్పుడు దాడి చేసిన వారెవ్వరినీ వదిలే ప్రసక్తి ఉండదు.. పల్లెల్లో ప్రశాంతమైన రాజకీయాలు చేసుకోవాలే తప్ప దాడులు చేసుకునే పరిస్థితి రాకూడదు.. చంద్రగిరి చరిత్రలో ఇప్పటి వరకు అలాంటి సంస్కృతి లేదు.. ఇప్పుడే వస్తోంది.. దీనిని ఆరంభంలోనే అడ్డుకోవాలి.. దానికి పోలీసులు సహకరించకుంటే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది..' అంటూ వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించారు. చంద్రగిరి మండలం నరశింగాపురం వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌పై టీడీపీ గూండాలు దాడి చేసి తల పగలగొట్టడాన్ని ఆయన ఖండించారు. శనివారం ప్రవీణ్‌కుమార్ ఇంటికి చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డితో కలసి వచ్చిన ఆయన టీడీపీ గూండాల చేతిలో తీవ్రంగా గాయపడిన ప్రవీణ్‌కు ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందన్నారు. చెవిరెడ్డిని, ఆయన బిడ్డను అక్రమ కేసుల్లో ఇరికించి ఆయన వెంట నడిచే క్యాడర్‌ను భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. ఆ తరువాత చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రవీన్‌కుమార్‌తో పాటు వారి కుటుంబీకులకు అండగా నిలబడతామని ధైర్యం చెప్పారు.

## వాహనాల రాకపోకలతో ఇబ్బందులు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని శిరసనంబేడు గ్రామంలో నుండి అమన్ ట్రై స్టీల్ పరిశ్రమకు వెళ్తున్న భారీ వాహనాల రాకపోకలతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులుకు గురైతున్నారు. భారీ వాహనాలు గ్రామంలో నుండి వెళ్లడంతో చిన్న చిన్న ఇనుప ముక్కలు ఇతర వస్తువులు రోడ్డు పై పడడంతో ద్వి చక్ర దారులకు టైర్ లు పంచర్ లు కావడం, పాదరక్షాలు దరించని వారికీ అవి గుచ్చుకోవడం వంటివి జరుగుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇబ్బందులకు గురైవుతున్న భారీ వాహనాలను రాకపోకలను నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## టమోటా పంటను ధ్వంసం చేసిన ఏనుగులు

**పలమనేరు, మేజర్ న్యూస్** గంగవరం మండలంలోని కీల పట్ల పంచాయతీ గాంధీనగర్ గ్రామం లోని పరిసర ప్రాంతంలో డి.అమ్ములు వ్యవసాయ పొలం



లో టమాటా పంటపై ఒంటరి ఏనుగు రాత్రి సమయంలో బీభత్సం సృష్టించి తీవ్రంగా నష్టం చేసింది. ఫారెస్ట్ అధికారులు కుంకి ఏనుగుల ద్వారా నివారణ చర్యలు చేపడతామని పంట పొలాల్లోకి రాకుండా నిలువరిస్తామని ఇంతవరకు ఆచరణ రూపం దాల్చలేదన్నారు. ఈ విధంగా సన్న చిన్న కారు రైతులు కాలక్రమేనా ఈ విధంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోతు న్నారు. ఇప్పటికైనా వ్యవసాయ పంట పొలాలపై ఏనుగులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత రైతులు కోరుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే టమాట పంటలకు ధర పలకడంతో ఈ ఏనుగులు రాత్రి సమయాలలో వచ్చి చెట్లను తొక్కి నాశనం చేస్తున్నాయని వారుతెలిపారు. తమకు నష్టపరిహారం త్వరగా అందించాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను కోరారు.

## సిపిఐ పోరాట చరిత్ర అజరామరం

### సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** సిపిఐ వందేళ్ళ పోరాట చరిత్ర అజరామరమైనదని ఆపార్టీ జిల్లా కార్యదర్శి మురళి అన్నారు. మండలంలోని ముళ్ళపూడి శాఖ సమావేశం బత్తెమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమాదేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మురళి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లుగా చేస్తున్న త్యాగాలు, బలి దానాలు, పోరాటాలను కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ శత వార్షికోత్సవాల సందర్భంగా అన్ని శాఖలలో వంద జెండాలు నాటి ఉత్సవాలు జరపాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదాని స్మార్ట్ మీటర్లు వద్దన్న కూటమి నాయకులు నేడు అధికారంలోకి రాగానే ఆదానీ మీటర్లు ముద్దు అంటున్నారన్నారని దుయ్యబట్టారు. మళ్ళపూడి ఎస్టీ కాలనీలో మంచి నేటి సమస్యతో ప్రజలు వెలగలాడుతున్నారని, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య, రూరల్ కార్యదర్శి మించల శివకుమార్, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత, తొట్టంబేడు మండల కార్యదర్శి శ్రీనివాసులు, ముళ్ళపూడి ఎస్టీ కాలనీ శాఖ కార్యదర్శి బత్తెమ్మ, వెంకటమ్మ, చెంచమ్మ, కాంతమ్మ, విజయ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.